www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 134 | బుధవారం | 12, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

- దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలిసి పర్యటన
- గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం
- కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

**ములుగు,మార్చి11(వార్త వేదిక సూర్య):** తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు.

మిగతా 2లో..

## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్,మార్చి11(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.




## సర్కారుపై సమరశంఖం

- సమస్యల సాధనకు సమరమే శరణ్యం
- సర్కారును మూడుచెరువుల నీళ్లు తాగించండి
- బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు

**హైదరాబాద్, మార్చి 11, (వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ శాసనసభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికి హాజరు కావాలి. తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలి. బి ఆర్ ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిందలను తిప్పి కొట్టాలి.

రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలు....ఎండిన పంటలు, అందని కరెంటు, అందని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై, మంచినీటి

మిగతా 2లో..

## అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

- దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరి
- ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని వైట్‌హౌజ్ ప్రకటన



**న్యూయార్క్,మార్చి11(వార్త వేదిక సూర్య):** అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్

మిగతా 2లో..

## మరో బాదుడుకు సిద్ధమవుతున్న కేంద్రం

- యూపిఐ చెల్లింపులపై ఛార్జీలు విధించే యోచన




**న్యూఢిల్లీ,మార్చి11(వార్త వేదిక సూర్య):** యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు అందరూ అలవాటు పడ్డారు. ప్రజలు నగదు లావాదేవీలను పక్కన పెట్టారు. మోడీ పిలుపుతో అంతా ఆన్‌లైన్‌లకు అలవాటు పడ్డారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం

మిగతా 2లో..

## మెట్లు ఎక్కగానే ఇక అయ్యప్ప దర్శనం

- మార్పులకు శ్రీకారం చుట్టిన బోర్డు
- ఈనెల 15 నుంచి అమల్లోకి నిర్ణయం



**తిరువనంతపురం,మార్చి11(వార్త వేదిక సూర్య):** శబరిమల అయ్యప్ప ఆలయంలోని సన్నిధానంలో 18 పవిత్ర మెట్లను అధిరోహించిన వెంటనే భక్తులు నేరుగా స్వామి దర్శనం అయ్యేలా మార్పులు చేయాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) నిర్ణయించింది. ఈ మార్పును ఈ నెల 15 నుంచి 12 రోజుల పాటు విష్ణు పూజ జరిగే రోజుల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని

మిగతా 2లో..



## మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

- అత్యున్నత పురస్కారంతో సత్కారం

**న్యూఢిల్లీ,మార్చి11(వార్త వేదిక సూర్య):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం,

మిగతా 2లో..

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు







- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం

**హైదరాబాద్,మార్చి11(వార్త వేదిక సూర్య):** బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్

మిగతా 2లో..



## తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు టీటీడీ పట్టించుకోవడం లేదు

- మీ ఆదేశాలను టీటీడీ అధికారులు ఖాతరు చేయడం లేదు
- తెలంగాణ భక్తులు ఇబ్బంది పడుతున్నారు
- ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లేఖ

**హైదరాబాద్, మార్చి 11, (వార్త వేదిక సూర్య):** ఇటీవల ఏపీ సర్కారు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం, తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తిరుపతి దేవుడి దర్శనం కోసం సిఫార్సు లేఖలు ఇవ్వడానికి అనుమతించ`బడినందుకు తాము సంతోషంగా ఉన్నామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. అయితే, టీటీడీ అధికారులు ఏపీ ముఖ్యమంత్రి ఆదేశాలనుసరిగ్గా పట్టించుకోవడం లేదని చంద్రబాబుకి నివేదించారు. ఈ విషయమై సత్వరమే చర్యలు తీసుకోవాలని

మిగతా 2లో..

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

- కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి




**న్యూఢిల్లీ,మార్చి11(వార్త వేదిక సూర్య):** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి - భువనగిరి - చౌటుప్పల్ వరకు ఆర్‌ఆర్‌ఆర్

మిగతా 2లో..



## జంట నగరాల దాహార్తి తీరుస్తాం

- మంత్రి శ్రీధర్ బాబు
- ఉప్పల్‌లో రూ.42 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**హైదరాబాద్, మార్చి 11, (వార్త వేదిక సూర్య):** ఉప్పల్‌తో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ఎన్ని నిధులైన అందిస్తాం. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు తో పాటు గత పాలకులు పట్టించుకోని కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి, వాతావరణం కు తోడు అభివృద్ధి వేగవంతం చేసేందుకే మూసి ప్రక్షాళన కు ప్రభుత్వం స్వీకారం చుట్టింది. పేదరిక నిర్మూలన ప్రజల విద్య వైద్యం కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.ప్రపంచంలోని పారిశ్రామిక దేశాలకు దీటుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుని యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధితో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని ముడి వేస్తున్నాం.

మిగతా 2లో..

## రేవంత్ రెడ్డి.. పసుపు రైతుల బాధలు పట్టవా...

- రైతుల కన్నీళ్లు తుడిచే బాధ్యత లేదా మీకు ?
- పసుపుకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారు
- క్వింటాలు పసుపుకు రూ 15 వేల ధర కల్పిస్తామన్న హామీ ఏమైంది ?
- రూ.15 వేలు చెల్లించి ప్రభుత్వమే పసుపును కొనుగోలు చేయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్



**హైదరాబాద్, మార్చి 11, (వార్త వేదిక సూర్య):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పసుపు రైతులను చిత్తు చేస్తున్నాయని, పసుపు రైతుల బాధలు, కష్టాలు పట్టవా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పంటకు గిట్టుబాటు ధర లేక పసుపు రైతులు ఆందోళన చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

గిట్టుబాటు ధరలు లేక నిజామాబాద్‌లో పసుపు రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వారికి మద్దతుగా మంగళవారం నాడు ఎమ్మెల్సీ కవిత ప్రకటన విడుదల చేశారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నదని నిలదీశారు. మాటలు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

మిగతా 2లో..

## రంగంలోకి రోబోలు




- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్
- రోబోలను రంగంలోకి దింపిన అధికారులు

**నాగర్‌కర్నూలు,మార్చి11(వార్త వేదిక సూర్య):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్

మిగతా 2లో..



## కరపత్రంతో ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన కల్పించాలి

**- జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 11( వార్త వేదిక సూర్య):** ఆయిల్ పామ్ సాగు పైన రైతులను చైతన్యం చేసేందుకు కరపత్రాలతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రైతులలో అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన ఆయిల్ పామ్ తోటల కరపత్రం ను కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి కార్యాలయం లో జిల్లా అధికారి తీగల నాగయ్య ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలం లో గ్రామాల్లో సభలు, సమావేశాలు పెడుతూ రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే లాభాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సాంకేతిక ఉద్యాన అధికారి ముత్తినేని మహేష్ పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జే హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, సూపరింటెంట్ నరహరి ఎం ఐ ఇంజనీర్ నరేష్, ఏవో మురళి, జూనియర్ ఆసిస్టెంట్ ఝాన్సీ, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, యానాల సుధాకర్ రెడ్డి, వంగూరి లక్ష్మినారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారుపై సమరశంఖం

**మొదటి పేజీ తరువాయి..**

కొరత పై అసెంబ్లీ లో మండలిలో పోరాడాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి.

రాష్ట్రం లో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరు పై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డిఎల పెండింగు పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకిచ్చిన వాగ్ధానాలను



నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి.

విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం గురించి , వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రహజసమస్యలపై ఎండగట్టాలి.దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలి లో ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బి ఆర్ ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని పశ్నించాలని అధినేత కేసీఆర్ నేటి సమావేశంలో దిశా నిర్దేశం చేశారు.

కాగా. అధినేత కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు సాగిన ఎల్పీ సమావేశం పలు అంశాలను చర్చించింది. ప్రజల పక్షాన గట్టిగా పోరాడాలని సమావేశం నిర్ణయించింది. సభల్లో ఇంకా ప్రతిభావంతంగా ప్రజాసమస్యల మీద పోరాడేందుకు సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు కేసీఆర్ తెలిపారు. బిఆర్ఎస్ అధినేత అధ్యక్షతన జరిగిన ఎల్పీ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా....శాసన మండలి సభ్యులు, శాసన సభ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు టీటీడీ పట్టించుకోవడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో సురేఖ రాశారు.

తెలంగాణ ప్రజాప్రతినిధులు, తిరుమల వేంకటేశ్వరుడి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ అధికారులు తెలంగాణ భక్తులను అనుమతించకపోవడంపై తీవ్ర గందరగోళం నెలకొంటుందని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు. ఈ విషయాన్ని వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి, సదరు ఆదేశాలను సక్రమంగా పాటించేలా టిటిడి అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో చంద్ర బాబు జోక్యం తెలంగాణకు చెందిన చాలా మంది భక్తులలో ఆనందాన్ని నింపుతుందని నివేదించారు. తెలంగాణ నుండి తిరుమలను సందర్శించే భక్తుల సంఖ్య ఈ మధ్య బాగా పెరిగిందని, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా, తెలుగు ప్రజల భక్తి...ముఖ్యంగా తెలంగాణ ప్రజల భక్తి తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడిపై తగ్గలేదని మంత్రి నొక్కి చెప్పారు.

## రేవంత్ రెడ్డి.. ? పసుపు రైతుల బాధలు పట్టవా...

(మొదటి పేజీ తరువాయి)

రైతులను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదని ఎండగట్టారు.క్వింటాలు పసుపుకు 15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు పసుపు కు కనీసం 9 వేలు రాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బిజెపి, ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని, పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలవడం లేదని వివరించారు. పసుపుకు ధరలు పెంచు తామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్ర బండి సంజయ్ చెప్పారని, కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చే పసుపు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# జంట నగరాల దాహార్తి తీరుస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

గోదావరి, కృష్ణ జలాలతో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి జంట నగరాల దాహార్తి తీరుస్తాం. పిడిఆర్ కార్యక్రమం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసింది. పిడిఆర్ ఇంకా ప్రారంభం కాలేదు. వారికి సంబం ధించిన అవినీతి బయటపడుతుందని కేటీఆర్ విమర్శలు ఆరోపణలు చేస్తున్నారు. నిధుల కొరత వెంటాడుతున్నా, నిధులు లేకున్నా గ్రేటర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రతిపక్షాల నిర్మాణాత్మకమైన సూచనలు, సహకారాన్ని తీసుకుంటాం. ఉప్పల్ నియోజకవర్గంలో 42 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి శ్రీధర్ బాబు, నియర్ విజయలక్ష్మి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నాతో కలిసి ప్రారంభించడం సంతోషం. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు ఉప్పల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు ఇచ్చాం. ఉప్పల్ పరిసరాల్లోని జిహెచ్ఎంసి ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను పార్టీలకు అతీతంగా అందిస్తాం. ఉప్పల్ తో పాటు పొరుగునే ఉన్న ఎల్బీనగర్, ఇటు మేడ్చల్ జిల్లాలోని ఇతర ప్రాంతాలకు అవసరమైన అభివృద్ధి నిధులను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి, శ్రీధర్ బాబు సహకారంతో అందించేందుకు కృషి చేస్తా.

## అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

(మొదటి పేజీ తరువాయి)

గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎస్అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు.

ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.



## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు



(మొదటి పేజీ తరువాయి)

టెండర్ల పక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు.

62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## రంగంలోకి రోబోలు

(మొదటి పేజీ తరువాయి)

శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది.శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్‌కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (ꠀఃఓ) కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## మరో బాదుడుకు సిద్ధమవుతున్న కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

యోచిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇప్పటికే జీఎస్టీ తదితర భారాలు తప్పడం లేదు. బ్యాంకు లావాదేవీలపైనా భారం పడుతోంది. ఇవి చాలవన్నట్లుగా ఇప్పుడు యూపిఐ పేమెంట్లపై మోడీ దృష్టి పడిందని అర్థం చేసుకోవచ్చు.

రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?' అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'టైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ సబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ. 437 కోట్లకు తగ్గించారు.

## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

## మెట్లు ఎక్కగానే ఇక అయ్యప్ప దర్శనం

(మొదటి పేజీ తరువాయి)

టీడీబీ అధ్యక్షుడు పి.ఎస్.ప్రశాంత్ వెల్లడించారు. ఇది విజయవంతమైతే తదుపరి మండల మకరవిళక్కు సీజన్‌లోనూ దీన్ని కొనసాగిస్తామని తెలిపారు. మెట్లను ఎక్కిన వెంటనే ప్రస్తుతం భక్తులను ఒక వంతెన మీదికి మళ్లిస్తున్నామని అక్కడ వారు కొంత సమయం క్యూలో వేచి ఉండి అనంతరం స్వామి దర్శనం కోసం మరోవైపునకు వెళ్తున్నారని ప్రశాంత్ చెప్పారు. ఈ పద్ధతిలో భక్తులకు కేవలం ఐదు సెకన్ల వరకే దర్శనభాగ్యం దక్కుతోందన్నారు. భక్తులు మెట్లు ఎక్కిన వెంటనే దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొత్త మార్పు కారణంగా ప్రతి భక్తునికి 20 నుంచి 25 సెకన్ల పాటు దర్శనం చేసుకునే వీలు కలుగుతుందన్నారు. అలాగే మెట్లు ఎక్కగానే స్వామి దర్శనం జరిగిందన్న అనుభూతి కూడా ఉంటుందని భావిస్తున్నారు. మెట్లు ఎక్కగానే దర్శనం కలగాలని మాలధారులు కూఅ కోరుకుంటున్నారు.

## ఆగమైపోతున్న..తెలంగాన రైతన్న

- **నీళ్లు లేక..కరెంట్ రాక వ్యవసాయం అధోగతి**
- **మరోమారు కాంగ్రెస్‌పై మండిపడ్డ కెటిఆర్**



**హైదరాబాద్,మార్చి11(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నా పట్టించుకునే నాధులు లేరని అన్నారు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేటీఆర్ అన్నారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనం లో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు.

## మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా



అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది. ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183




# విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఘటనలో ఇరువురు మృతి

**గండిపేట్,మార్చి 11(వార్త వేదిక సూర్య):** అదుపు తప్పిన కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మితి మీరిన వేగంతో కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట్ మండల పరిధిలోని ఎంజీఐటీ కళాశాలలో సీఎస్ఈ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకర్, హేమసాయి, వివేక్, సృజన్, కార్తీకేయ, హర్షలు స్విఫ్ట్ కారు (టీఎస్ 08 ఈజీ 4929) లో వెళ్తున్నారు. ఈ క్రమంలో నియోపోలిస్ రోడ్ లో కారు అదుపు తప్పి విద్యుత్ పోల్ ను ఢీకొట్టింది. దీంతో ఘటనా స్థలంలోనే శ్రీకర్ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## బీజేఎంసీ 18 వ వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని 18



వ డివిజన్ ఓంనగర్ కాలనీ రాక్ చర్చ్ ముందు, పద్మారావు గౌడ్ హెూటల్ ముందు నుంచి ఎస్ఎం ఎంక్లేవ్ గేటు వరకు సిసి రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ కాంట్రాక్టర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. చేపడుతున్న పనుల్లో నాణ్యతకు ప్రత్యేకంగా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తేవాలని, పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## కుండన సంగీత నిలయాన గరిమెళ్లవారికి స్వరనివాళి

### కుందన సంగీత నిలయ వ్యవస్థాపకులు సతీష్ సాలూరి

**మొయినాబాద్, మార్చి 11(వార్త వేదిక సూర్య):** మధురగాయకులు, అన్నమాచార్య పాటల స్వరకర్త గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కుందన సంగీత నిలయాన సంగీత విద్యార్థినీ విద్యార్థులందరూ గరిమెళ్లవారికి స్వరనీరాజనాలను అందించారు. మంగళ వారం నాడు సన్ సిటీలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుందన సంగీత నిలయ వ్యవస్థాపకులు సతీష్ సాలూరి మాట్లాడుతూ గరిమెళ్ళగారికి అజ్ఞాత



శిష్యులుగా ఎన్నో కీర్తనలను వారి చిననాటినుండి అభ్యసించారని ,వాటినే నేటి సంగీత విద్యార్థులకు శిక్షణలో భాగంగా అందిస్తున్నానని చెప్పారు అలాగే గరిమెళ్ల వారు ఆ శ్రీనివాసుని సన్నిధానమైన వైకుంఠాన వారి గాత్రాన్ని కొనసాగించాలని ఆ దైవాన్ని వేడుకుంటానని అన్నారు.అలాగే వారి కుటుంబానికి సంగీత నిలయం తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కుమ్మరిగూడలో కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పర్యటన

**సికింద్రాబాద్ మార్చి 11(వార్త వేదిక సూర్య):** సికింద్రాబాద్ నియోజకవర్గం కుమ్మరిగూడలోని మంగళవారం స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగానికి



సంబంధించిన ఏఈ చంద్రశేఖర్ ఫీల్డ్ ఆఫీసర్ హరితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ... ఈ ప్రాంతాల్లో నూతన రోడ్లు వేయాలని ప్రపోజల్స్ పెట్టడం కొరకై మెజర్మెంట్స్ తీసుకోవడడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జితేందర్ గుప్తా, ప్రశాంత్ జైన్, అమర్, విజయ్, రాహుల్, స్థానిక నేతలు పాల్గొన్నారు.








# పోలీస్ అకాడామీలో ప్రారంభమైన ఏఎంవీఐ శిక్షణ తరగతులు

### - హజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

**గండిపేట్, మార్చి 11(వార్త వేదిక సూర్య):** రాజా బహూదర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడామీలో కొత్తగా ఎంపికై నియమకపత్రాలు పొందిన అసిసెంట్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్(ఏఎంవీఐ) శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై య్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జూలై 9వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో శిక్షణ పొందుతున్న ఇన్స్పెక్టర్లు సమర్థవంతంగా పేరు తేవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుం దన్నారు. గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేది ఇప్పుడు నాలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఫీల్డ్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుం దన్నారు. ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ కంటిన్యూ చేయాలన్నారు. మీరు చేసే పని రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తగ్గించేలా పని చేయాలన్నారు. ఫిట్నెస్ ఉందా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నామా లేదా అనే విధంగా పని చేయవద్దు అన్నారు. ఈ శిక్షణ ద్వారా ప్రేమ ఆప్యాయత, కటిన్యత ఉండాల న్నారు. ఇది కంటిన్యూ చేస్తే మీకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రావు అన్నారు. రవాణా శాఖ మంచి పేరు తీసుకురావాలన్నారు. రవాణా శాఖ డిపార్ట్మెంట్కి మొదటిసారి లోగో తయారు చేశామన్నారు. రవాణా శాఖ రూల్స్ పాటించని వారు మన వాహనాలు చూసిన మన లోగోను చూసిన భయపడాల న్నారు. నియమనిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. వారికి సాంస్కతిక కార్యక్రమాలు పాటలు తదితర కంపిటిషన్ పెట్టాలన్నారు. ఈ ట్రై నింగ్ అయిపోయిన తరువాత ఇప్పటికే ఉద్యోగాలు పొందిన పాత వారికి 50 మంది చోప్పున ఒక బ్యాచ్గా రెండు నెలల శిక్షణ ఉండాలన్నారు. సమాజంలో మంచి ఆఫీసర్గా ఉండాలన్నారు. గతంలో 46 జీవో, 317 జీవో కోసం పిలిస్తే డైరెక్టర్ శ్రీనివాస్రావు స్పష్టంగా చెప్పాల్సింది చెప్పేవారు అన్నారు. మీ టాలెంట్ ప్రూవ్ చేసుకోవడానికి మంచి ప్లాట్ఫామ్ దోరికిం దన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ను, వాహన సారధి ఆటోమేటిక్ టెస్టింగ్ డ్రైవింగ్ సెంటర్లను ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగాఉన్నామని డిపార్ట్మెంట్ గౌరవం పెరగడం అవసరమ న్నారు. మరో సారి కాలేజీలో జాయిన్ అయ్యామనుకోని నేర్చుకోని చదువుకోవాలన్నారు.

పూర్తిస్థాయిలో మనస్సు పెట్టి శిక్షణ తీసుకోవా లన్నారు. ఈ శిక్షణ మీ జీవితంలో మార్పు తెచ్చి భవిష్యత్తుకి మర్గాదర్శకత్వం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కమీషనర్ సురేంద్ర మోహన్, తెలంగాణ పోలీస్ అకాడామీ డైరెక్టర్ శ్రీనివాస్రావు, డిప్యూటీ డైరెక్టర్ నర్మదా తదితరులు పాల్గొన్నారు.








# విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**గండిపేట్, మార్చి 11(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లు అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో రూ.81 లక్షల పీఎం శ్రీ నిధుల ద్వారా నిర్మించిన 6 తరగతి గదులు, రూ.1.43 లక్షల ఏడబ్ల్యూపీ నిధుల ద్వారా నిర్మించిన 11 నూతన తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీలో ప్రభుత్వం అదనపు తరగతి గదులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడి మల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, వార్డు మెంబర్ లు అధికారులు పాల్గొన్నారు.




# నాటికలు జీవన ప్రతిబింబాలు

**తొర్రూర్, మార్చి 11(వార్త వేదిక సూర్య):** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో 13వ జాతీయ తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు కళావేదిక పై ఉమేన్స్ ఏంపవర్ మెంట్ తెలుగు అసోసియేషన్ చైర్మన్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, తొర్రూర్ పి ఏ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మాజీ జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి తదితరులు జ్యోతిప్రజ్వలన చేశారు.అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నాటికలు జీవన ప్రతిబింబాలు అని, నాటక కళను పరిరక్షణ చేస్తున్న సమాఖ్య సేవలు ప్రశంస నీయం అని చెప్పారు.ప్రస్తుతం మహిళలు టి వి లకు సీరియల్లకు యువత సెల్ ఫోన్లకు అంకితం అయ్యారని, సమయాన్ని వృధా చేయకుండా మారుతున్న మాధ్యమాలను మంచి కోసం వినియోగించు కోవాలని హితవు పలికారు.

సంస్థ అభివృద్ధికి తన వంతు సహకరిస్తామని చెప్పారు. అతిధులు మాట్లాడుతూ ప్రస్తుతం నాటకం గురించి తెలుసుకోవాలంటే గూగుల్ లో, మాధ్యమాలలో తెలుసుకొనే పరిస్థితి నెలకొందని, భావి తరాలు కళల గురించి తెలుసు కోవాలంటే సమాఖ్య కృషి చేయాలన్నారు. సంస్థ సభ్యుల కృషి అభినందనీయం అన్నారు.

సమాఖ్య అధ్యక్షులు మన్నూర్ ఉమా మాట్లాడుతూ నాటక పోటీలకు తమ కార్యక్రమంలకు హార్ధిక ఆర్ధికంగా సహకరిస్తున్న వారికీ ధన్యవాదములు తెలుపుతున్న మని చెప్పారు ఈ కార్యక్రమం లో అతిధులు ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ప్రధాన కార్యదర్శి సుంకరనేని పినాకపాణి, కోశాధికారి గడల శ్రీనివాస్, పట్నం శెట్టి శ్రీశైలం, బుదారపు శ్రీనివాస్, జనార్దన్ రాజు ఇమ్మడి రాంబాబు, బాతుక బుచ్చిరామయ్య, కృపాల్, పెరుమాళ్ళ రవి,లేగల వెంకట్ రెడ్డి బిజ్జల అనిల్ దొంగరి రేవతి శంకర్, గజ్జెల ఉపేంద్ర చారీ, ఏ వెంకటేశ్వర రెడ్డి, గాండ్ల వెంకన్న, ఎం వెంకన్న, జి ప్రసాద్ రెడ్డి, హమ్యానాయక్, విజయపాల్ రెడ్డి,న్యాయనిర్నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**మోత్కూరు మార్చి 11 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5 నుంచి ప్రారంభించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. బుధవారం నాడు ప్రథమ పరీక్షలలో మొత్తం 501 మంది విద్యార్థులకు గాను మ్యాథ్స్ సబ్జెక్ట్లో 138 భట్నీ సబ్జెక్టులో 159, సీవీక్స్లో 82 ఒకేషనల్లో102 మంది హాజరైయ్యాని20 గైర్హాజరు అయ్యినట్లు చీఫ్ సూపరింటెండెంట్ జి.పరుష రాములు మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటన తెలిపారు.

## శ్రీనివాస కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పున: ప్రారంభం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 11.(వార్త వేదిక సూర్య):**

పట్టణం లోని 41 వార్డు శ్రీనివాస కాలనీలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయము పునర్నిర్మాణము పూర్తిచేసుకొని స్వామివారు భక్తులకు దర్శనార్థం చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డీ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ యొక్క దేవాలయ నిర్మాణం చేపట్టిన కాలనీ వాసులకు శుభాకాంక్షలు చెబుతూ, దేవాలయాన్ని అభివృద్ధి పరచిన కమిటీ సభ్యులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు లోకనబోయిన రమణ ముదిరాజ్, జిల్లా నాయకులు కంచర్ల విద్యాసాగర్ రెడ్డి,చెనమోని రాములు, పోతెపాక లింగస్వామి, టంగుటూరి శ్యామ్,కానుగు కాటమయ్య, పబ్బతి యాదయ్య,సాగర్, శ్రీను, తొగిటి శ్రీనివాసాచారి (వెంకన్న),రాజేష్, మామిండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి కీర్తిని ప్రపంచానికి చాటాలి

### - పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**పాలకుర్తి, మార్చి 11(వార్త వేదిక సూర్య):** చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటుతూ పాలకుర్తి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నివాస వసతిగృహంలో పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధి గూడ రవీందర్ కూతురు శ్రీ చైతన్య జాతీయస్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించడం గర్వంగా ఉందని అభినందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించ డానికి శ్రీ చైతన్యకు తన వంతు సహాయ సహకారాలు



అందిస్తానని హామీఇచ్చారు. విద్యార్థులు శ్రీ చైతన్యను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జిగ కొమురయ్య, గూడ రవీందర్ ఉన్నారు.

# కస్తాల శ్రవణ్ కుమార్ మరణం పట్టణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో/ వార్త వేదిక సూర్య:** పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి దిగ్భ్రాంతి కి గురయ్యారు. మంగళవారం మంత్రి హుజూర్ నగర్ చేరుకొని మాజీ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ పార్థివ దేహం పై మూడు రంగుల జెండా ఉంచి, పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ శ్రవణ్ కుమార్ మరణం పార్టీకి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలం ఉన్న రోజుల్లో ఆయన ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేశారని, మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి ఈరోజు మనకు దూరం అవటం చాలా బాధాకరమని అన్నారు. శ్రవణ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.

అదేవిధంగా వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, శ్రవణ్ కుమార్ పిల్లల కు విద్య అందించే బాధ్యత తీసుకుంటానని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.







# అంగరంగ వైభవంగా నిత్యారాధన కార్యక్రమ వేడుకలు

## - దర్శించుకున్న భక్తులు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనలు నిర్వహించారు. అనంతరము శ్రీ స్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం ను ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, వేద పండితులు, అర్చక



బృందము, పారాయణీకులు అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకలకి జిల్లా కలెక్టర్ ఎమ్.హనుమంతరావు, జిల్లా కలెక్టరు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధి కారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

### అష్టోత్తర శతఘటాభి షేకం ప్రత్యేకత

బ్రహ్మోత్సవాలు నిర్వహించబడే శతఘటాభిషేక మహోత్సవము అనేక విశేషములకు నిలయమై ఉన్నది. ఘటము అనగా జీవుడనీ, అందులో ఉండు జలము ప్రకృతి సంబంధమైన వాసన



లని, వాటిని సభక్తికముగా మంత్రపూర్వకముగా భగవదర్పణగా వించినప్పుడు ప్రతి జీవి ధన్యజీవి కాగలడని ఉపనిషత్తులు పేర్కొనబడును. కలశములో ఉంచబడిన జలములు మంత్రాన్వితములై పంచామృత భరితములై ఫలపుష్ప రసాధులతో మేళితమై సుగంధ ద్రవ్యములతో పంచసూక్త పఠనములతో మంగళవాయిద్యముల మధ్య మూలవరులకు ఈ అభి షేక మహోత్సవము నిర్వహిస్తారు. ఈ వేడుక విశ్వశాంతి లోక కళ్యాణకారకమని ఆగమములు సూచించుచున్నవి.

సాయంత్రం సమయంలో శ్రీ స్వామి వారి ఆలయములో నిత్య ఆరాధనల అనంతరము శ్రీ స్వామి వారికి శృంగార డోలోత్సవ ము ను ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవముగా నిర్వహించారు.

ఈ వేడుకలలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని, పండిత సన్మానము, ఉత్సవ పరిసమాప్తి గావించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది. భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

### శృంగార డోలోత్సవము ప్రత్యేకత

డోలము అనగా ఊయల అని అర్థము. శ్రీ స్వామి వారికి అమ్మవారికి వివిధ నామ సంకీర్తనలతో శృంగార డోలోత్సవ వేడుక నిర్వహించుట ఎంతో విశేషమై యున్నది. మంచస్థం మధు సూధనం అని శృతి వాక్యం. డోలారూహులైన స్వామి వారిని, అమ్మ వారలను దర్శించిన భగవదనుగ్రహముచే మనోరథములు నెరవేరునని పురాణాదులలో తెలియజేయబడుచున్నది. శృంగార సంగర కిరీట లసద్వరాంగ అని ఆది శంకరులు శ్రీ స్వామిని స్తుతించుట ఈ శృంగార దోత్సవములోని అంతరార్ధం.






# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పరిశీలన

## - 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 11 (వార్త వేదిక సూర్య):** జిల్లాలోని చౌటుప్పల్ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియ మరియు త్రాగు నీటి సమస్య పై పంచాయతి సెక్రటరీలు, ఎపివో, ఏఈ మిషన్ భగీరథ ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుముతో పాటు ప్రో-రాటా బహిరంగ స్థలం ఛార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా గురించి సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని, చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, రెండు రోజుల్లో అన్ని చోట్లా మరమ్మతు పనులు పూర్తి కావాలని గడువు విధించారు. స్థానికంగా ఉండే ప్లంబర్లు, బోరు మెకానిక్ లను గుర్తించాలని, మరమ్మతులు అవసరమైన సమయాలలో వారిని సంప్రదించి పనులు జరిపించాలన్నారు. మంచినీటి పథకాలకు విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని, పరీక్షల సీజన్ అయినందున హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నివాస ప్రాంతాలతో పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సమృద్ధిగా శుద్ధి జలాలు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఆవాసంలో ఒక్కో నివాస గృహం వారీగా శుద్ధి జలాలు అందేలా నీటి సరఫరా వ్యవస్థను చక్కదిద్దాలని, కుళాయిల బిగింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయించాలన్నారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే వాటిని సరిచేయాలన్నారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఓపెన్ బావులను తప్పనిసరిగా క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు.

గ్రామములో పాలకవర్గం లేదు కావున స్పెషల్ ఆఫీసర్స్ పంచాయతి సెక్రటరీ లు పాలన బాధ్యత పంచాయతి సెక్రటరీ లు బడ్జెట్ లేదు అని పాతవి రాలేదు అని ఇబ్బంది పడకుండా నీటి సమస్య ఆదిగమించాలని అన్నారు. మంచి నీటి బోర్ వేల్ ను, హైరింగ్ బోర్ వేల్ ను ముందు గానే గుర్తించాలి. ఇప్పుడు ఉన్నట్టు ఏప్రిల్ ఉండదు కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే మరియు వాటర్ డే నిర్వహించాలని అన్నారు. టాక్స్ కలెక్షన్ ఖచ్చితంగా వసూల్ చేయాలి వసూల్ చేసిన టాక్స్ రికాన్సిలేషన్ చేసి బ్యాంకు లో జమ చేయాలి. లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రతి గ్రామములో ఎ బి సి కరెంట్ స్విచ్ ఏర్పాటు చేయాలి. ప్రతి ఒక్క పంచాయతి సెక్రటరీలు మీ గ్రామములో తాగు నీటి సమస్యలు రావద్దని ముందస్తు ఏర్పాటు లు చేసుకోవాలి తెలిపారు. ప్రతి గ్రామములో నర్సరీల టార్గెట్ 100% పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి జామ, మందార, దానిమ్మ, మునగ చెట్టు పూల మొక్కలను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడిఓ సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, మార్చి 11 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రం, కొమ్మాయిగూడెం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువని అన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ,రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యత లేదని ,సాగునీరు అందక పచ్చని పంట పొలాలు, కన్నుల ముందే ఎండిపోయి, రైతన్న తల్లడిల్లుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పాడిపంటలతో సంతోషంగా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బీడు భూములుగా మార్చిందని దుయ్యబట్టారు. రైతు భరోసా రూ.15000 అని 12 వేలకు కుదించి దానిని మూడు ఎకరాల వరకు వేశామని ప్రగల్భాలు పలకడం తప్ప, రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా అందడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారాన్ని ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకులకు అవగాహన లేదు

## యువజన కాంగ్రెస్ తుర్కపల్లి మండలం అధ్యక్షులు వల్లెపు రమేష్

**తుర్కపల్లి,మార్చి 11 (వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఏదైనా మాట్లాడే ముందు వెనకా ముందు ఆలోచించి మాట్లాడాలని యువజన కాంగ్రెస్ తుర్కపల్లి మండలం అధ్యక్షులు వల్లెపు రమేష్ అన్నారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో దేవస్థానం ఈవో నిబంధనలు విస్మరించారని విమర్శించడం సరైన కాదని అన్నారు ప్రభుత్వం నిబంధనలు మేరకే ప్రజాప్రతినిధులకు విఐపి లకు తగిన విధంగా ఆహ్వానాలు పలికారని అన్నారు.

గతంలో భద్రాచలంకు కేసీఆర్ మనవడు హిమాన్షు ఏ ప్రజాప్రతినిధి హోదాలో వెళ్ళారో బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కంటే ఈసారి యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించిందని అన్నారు ప్రభుత్వ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా కృషి చేశారని అన్నారు ఇది చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి తన అనుచరులతో కొండపైకి వెళ్లి ఈవో వద్ద హల్చల్ చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. స్వామివారికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు తలంబ్రాలను తీసుకువచ్చారని అన్నారు. వెంట ఉన్న ఇతర భక్తులు అందరికీ కూడా దేవస్థానం అధికారులు తగిన విధంగా అనుమతిని ఇచ్చారని అన్నారు.

ఇందులో ఎలాంటి లోపాలు లేకున్నా ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు



ఇకముందు ఇలాంటి లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు కావాలని ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు విమర్శలు చేస్తే బిఆర్ఎస్ నాయకులకు తగిన విధంగా బుద్ధి చెబుతామని వల్లెపు రమేష్ హెచ్చరించారు.






# సి ఎం.రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**మోత్కూరు. మార్చి 11(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు.మంగళవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి కాలనీ చెందిన రేగోటి మనెమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆర్థిక సమస్యలతో కొట్టుమిటా డుతున్నా నేపథ్యంలో సి.ఎం.రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయగా ఆ రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన 38000 వేలు రూ. చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు రామచంద్రు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీను నేత,వంగ రాములు, కొక్కుల సత్యనారాయణ, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ మృతి చిరస్మరణీయం : సామేల్

**మోత్కూరు, మార్చి 11(వార్త వేదిక సూర్య):** బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసి సామాజిక సేవకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, కందుకూరి ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం నాడు ఆమె అకాల మృతి పట్ల ఎమ్మెల్యే ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితమే పేదల కోసం ఐలమ్మ ఎన్నో పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి..5 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మి నర్సింహ్మ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి ,అర్థ ప్రతాప్ రెడ్డి ,గడ్డం సోమ నర్సయ్య,, గడ్డం రమేష్ ,జంగనాగయ్య ,చిప్పలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి మార్చి11( వార్తా వేదిక సూర్య):** తపాల శాఖ నిర్వహించే భీమా పాలసీలను ప్రజలు సద్వినియోగం తీసుకోవాలని ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ మేనేజర్ సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో తపాల శాఖ ఆధ్వర్యంలో హెల్త్ ఇన్సూరెన్స్ ,గ్రూప్ ఇన్సూరెన్స్ , యాక్సిడెంట్ పాలసీలపై ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . 749 రూపాయలు చెల్లిస్తే 15 లక్షల రూపాయలు ప్రమాద




బీమా , రూ.549 లు చెల్లిస్తే 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా, 18 నుండి 69 సంవత్సరాల వయసుగలవారికి భీమా వర్తిస్తుందని, సమగ్ర రక్షణ ప్లాన్ వ్యక్తిగత ప్రమాదాలనుంచి రక్షిస్తుందని వివరించారు. పాలసీలను నమోదు చేశారు . ఈ కార్యక్రమంలో పోచంపల్లి ఎస్ పి ఎం వెంకన్న , బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు కరగల కుమార్, కూచిపూడి కేజీయ, మిరియాల భాను కుమార్, లక్ష్మణ్ సీతారాములు, లక్ష్మయ్య, భాను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 11-03-2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 14,41,678/-**

**శ్రీ స్వామి వారికి 808 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 40,400/- |
| ప్రధాన బుకింగ్ | - | 7,860/- |
| కైంకర్యములు | - | Nill/- |
| సుప్రభాతం. | - | 3,200/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,02,000/- |
| వ్రతాలు | - | 56,000/- |
| వాహన పూజలు | - | 7,600/- |
| VIP దర్శనం | - | 105,000/- |
| ప్రచారశాఖ | - | 8,100/- |
| పాతగుట్ట | - | 29,320/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,37,000/- |
| యాదఋషి నిలయం | - | 39,990/- |
| సువర్ణ పుష్పార్చన | - | 42,200/- |
| శివాలయం | - | 8,050/- |
| శాశ్వత పూజలు. | - | 25,000/- |
| పుష్కరిణి | - | 400/- |
| ప్రసాదవిక్రయం | - | 6,57,830/- |
| లాకర్స్ | - | 240/- |
| అన్నదానం | - | 14,102/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 1,56,286/- |










## బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి,మార్చి11(వార్త వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో (ఈనెల 10 నుండి 16వ తేదీ వరకు) నిర్వహించే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ దేవాలయ పాలకవర్గ ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంక వినోద్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్, వేషాల మురళి, కూరపాటి బాబు, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేశం , చేరాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## PRTU మండల ప్రధాన కార్యదర్శిగా నక్క వెంకటేశ్వర్లు నియమకం



**గట్టుప్పల, మార్చి11. వార్త వేదిక సూర్య:** PRTU గట్టుప్పల మండల ప్రధాన కార్యదర్శిగా నక్క వెంకటేశ్వర్లు అనోషమేట్ అధ్యక్షులుగా కాసాల శ్రీనివాస్ రెడ్డి నియామకం. PRTU జిల్లా అధ్యక్షులు ఫణికుమర్ వారికి నియామక పత్రాలను అంద జేశారు. PRTU ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనను గట్టుప్పల మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులైన ఫణి కుమార్, జానారెడ్డి టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. మండలం లోని ఉపాధ్యాయులందరికీ అందుబాటులో వుంటూ టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సహకారంతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత

**తుర్కపల్లి, మార్చి 11(వార్తా వేదిక సూర్య):**
పదవ తరగతి చదివే విద్యార్థులకు తుర్కపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు షాదుల్లా పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాదుల్లా మాట్లా



డుతూ మంచిగా చదువుకొని గొప్ప వ్యక్తులుగా తయారు కావాలి అని తెలిపారు నేటి బాలలే రేపటి పౌరులు మంచిగా పరీక్ష రాసి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ శోభ రాణి గారు ఉపాధ్యాయుల బృందం మరియు ఈ కార్యక్రమంలో. జహంగీర్,సాయిరాం, ఉస్మాన్,బాలశంకర్, వంశీ గౌడ్, ఉదయ్ గౌడ్, భాను, భాస్కర్,పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

**రామన్నపేట, మార్చి 11 (వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండల ప్రజాపక్షం రిపోర్టర్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎండీ గౌస్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మమరణం చెందారు. వారి కుటుంబాన్ని మండల జర్నలిస్టులు పరామర్శించి రామన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.



కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు ఎండి ఇబ్రహీం, కణుతాల శశిధర్ రెడ్డి, అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్, కోశాధికారి బత్తుల గణేష్, ఉపాధ్యక్షులు బోయపల్లి యాదయ్య, అప్పం చెన్నకేశ్వర్, సహాయ కార్యదర్శి మీర్జా అర్షద్ బేగ్, ముత్యాల రమేష్, సంయుక్త కార్యదర్శి మద్దెగళ్ళ నరసింహ, నడిగోటి నగేష్, కమిటీ ఆర్గనైజర్ తెలుసూరి మల్లేష్, కార్యవర్గ సభ్యులు ఎండి తకియోద్దీన్, లవణం ఉపేందర్, లవణం చంద్రశేఖర్, నడిగోటి కృష్ణ, నాగటి యాదయ్య, ఎండి నజీమ్, మాంద్ర సత్యనారాయణ, బొడ్డు పరశు రాం పాల్గొన్నారు.

### తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకురాలు
## కందుకూరి ఐలమ్మ కన్నుమూత

**మోత్కూరు మార్చి 11( వార్త వేదిక సూర్య):** తెలంగాణ తొలిదశ నాయకురాలు, రైతు కూలీ సంఘం ప్రతినిధి, క్రాస్ సొసైటీ సంఘం రాష్ట్రమహిళ విభాగం నాయ కురాలిగా ప్రజా సేవలో కొనసాగిన మోత్కూరు మున్సిపాలిటీ లోని ఇంద్రనగర్ కాలనీ చెందిన కందుకూరి ఐలమ్మ (96) మంగళవారం నాడు కన్ను మూశారు. ఐలమ్మ 1975- 90 మధ్య సమయంలో క్రాస్ సంస్థ సొసైటీ సంఘం ధ్వారా బోర్లు, బావులు ధ్వారా కులా మతాల అతీతంగా ఇంటింటికి నీరు అందించారని గ్రామస్థులు తెలిపారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన ఐలమ్మ మృతి పట్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ , బా.జ.పా.జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము, అన్నెపు సత్యనారాయణ, సోమనర్సయ్య సంతాపం వ్యక్తం చేశారు.



# గోవిందాపురం గ్రామ సర్పంచ్ యస్.సి రిజర్వేషన్‌కే కేటాయించాలి

### - సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్

**వార్త వేదిక సూర్య (అడ్డగూడూర్ మండలం)**
అడ్డగూడూర్ మండల పరిధిలోగల గోవిందపురం గ్రామంలో 30 సంవత్సరాలుగా దళితులకు సర్పంచ్ ప్రాతినిధ్యం లేకుండా చేస్తూ జనాభా తక్కువ ఉన్నారు అనే భావనతో ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయకుండా అడ్డుకట్ట వేస్తున్న అధికారులను విచారణ చేసి చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ.... గోవిందాపురం గ్రామంలో రెండే సామాజిక తరగతులకు సంబంధించిన కులాలు ఉండడం జరిగింది.బీసీ.బి.తొగట, ఎస్సీ.మాదిగ ఈ రెండు కులాలు మాత్రమే ఈ గ్రామంలో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నటువంటి పరిస్థితి కనపడుతుంది. గ్రామపంచాయతీ ఏర్పడ్డప్పటి నుంచి ఒక్కసారి మాత్రమే ఎస్సీ రిజర్వేషన్ వచ్చి ఎస్సి అభ్యర్థి సర్పంచిగా పరిపాలన కొనసాగించడం జరిగింది. అప్పటి నుంచి నేటి వరకు సుమారు 30 సంవత్సరాలుగా ఎస్సీలకు రిజర్వేషన్ రాకుండా




జనాభా తక్కువ ఉన్నారనే అసంభవనంతోటి రిజర్వేషన్ వర్తింపజేయకుండా అప్పటి అధికారులు కుమ్మక్కై కేవలం ఒక్క బీసీ వర్గానికి మాత్రమే రిజర్వేషన్ ఖరారు చేస్తూ వాళ్లను మాత్రమే సర్పంచ్ గా అధికారం కట్టబెడుతున్న పరిస్థితి కనపడతా ఉంది జనాభా పెరుగుతుంది సొసైటీ మారుతుంది రిజర్వేషన్లు కూడా పెరుగుతున్నాయి కానీ దళితులకు రావాల్సినటువంటి రిజర్వేషన్లు మాత్రం పక్కదారి పడుతున్నాయి వీటికీ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం. తక్షణమే అధికారులు గోవిందపురం గ్రామం మీద దర్యాప్తు ప్రారంభించాలని అధికారులను కోరుతూ గోవిందపురం దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.దపాల వారిగా ఆయా కులాల వారిగా రిజర్వేషన్ కల్పిస్తే గ్రామం అభివృద్ధిలో ముందుకు వెళు తుందని ఇప్పటికయిన అధికారులు గోవాందాపురం సర్పంచ్ విషయంలో దళితులకు తగిన న్యాయం చేయాలని గ్రామస్థులు కోరారు.
ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్,చంద్రయ్య,లింగయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానానికి ఐఎస్ఓ సర్టిఫికెట్‌లు అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 11(వార్త వేదిక):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట ఆధ్యాత్మిక సేవలలో అత్యుత్తమత కోసం ISO 9001:2015 సర్టిఫికేషన్ సాధించింది. అందుకు ఈ సర్టిఫికేషన్, వేడుకోవడం, ఆలోచన మరియు ఆధ్యాత్మిక అభ్యాసానికి అనుకూలమైన స్థలాన్ని అందించడంలో నాణ్యత నిర్వహణకు మన కట్టు బాటును మరింతగా బలపరిచినదిగా ప్రదర్శిస్తుంది. ఈ సర్టిఫికేషన్ లోతైన ఆధ్యాత్మిక సంబంధాలను సులభతరం చేయడం, అంతరంగ అవగాహనను ప్రోత్సహించడం మరియు అన్ని ఆధ్యాత్మిక అన్వేషకులకు శాంతమైన వాతావరణాన్ని నిర్ధారిం చడంలో మన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.
ISO 9001:2015 సర్టిఫికేట్‌ను అధికారికంగా శైలజ రామయ్యర్, ఐఎఎస్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, రెవిన్యూ (ఎండోమెంట్స్), ఏ.భాస్కర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి లు కలిసి అందుకున్నారు. ఇది సంస్థ యొక్క అత్యుత్తమ సేవా ప్రమాణాలను నిలబెట్టుకోవడంలో నిరంతర నిబద్ధతను గుర్తిస్తుందని అన్నారు.
శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం ISO 22000:2018 సర్టిఫికేషన్‌ను సాధించి భక్తులకు ప్రసాదం పంపిణీలో నాణ్యత పరిరక్షణను నిర్ధారించుకుంది.
యాదగిరిగుట్ట,- శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానము ISO 22000:2018 సర్టిఫికేషన్‌ను అందుకుంది. ఈ గుర్తింపు



ప్రసాదం తయారీ మరియు పంపిణీ లో ఉన్నత నాణ్యత మరియు భద్రతా ప్రమాణాలను పాటించడంలో దేవస్థాన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.
ఈ ISO 22000:2018 సర్టిఫికేషన్ "దేవుడికి నైవేద్యంగా సమర్పించిన భోజనం భక్తులకు ప్రసాదంగా అందించ బడుతుంది. ఇది దైవ అనుగ్రహాన్ని సూచిస్తూ భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని మరింత పెంచుతుంది" అనే లక్ష్యానికి అనుగుణంగా మాకు లభించింది.ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును శైలజ రామయ్యర్, ఐఏఎస్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, రెవిన్యూ (ఎండోమెంట్స్), ఏ.భాస్కర్



రావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తిలు కలిసి అందుకున్నారు.
ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, "ఈ ISO 22000:2018 సర్టిఫికేషన్ SLNS దేవస్థానం ప్రసాద తయారీ మరియు పంపిణీ ప్రక్రియలలో పాటించే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను గుర్తించడం మాత్రమే కాదు, భక్తులకు పవిత్రమైన ప్రసాదాన్ని భద్రంగా, పరిశుభ్రంగా అందించడానికి మన కట్టుబాటును కూడా స్పష్టంగా తెలియజేస్తుంది" అని పేర్కొన్నారు.

# ఎండిపోయిన వరి పైర్లు .. ఆందోళనలో రైతులు

**మోత్కూరు, మార్చి 11 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామాచెట్లబావి గ్రామ పరిధిలో వ్యవసాయ భూములకు సాగునీరు అందక వ్యవసాయ భూములు ఎండి పోతున్నాయి. దేశానికి రైతు వెన్నుముక అంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ రైతులకు నేడు సాగు నీరు అందక బోర్లు ఎండిపోయి..ఆ భూములు నేడు గొర్ల కాపరులకు దిక్కు అయ్యిందని ఆ గ్రామానికి చెందిన బొమ్మగాని హన్మంత్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు.తనకు 10 ఎకరాలు భూమి ఉందని అందులో 3 ఎకరాలు వరి నాట్లు వేశానని మిగతా 7 ఎకరాల భూమి ఎండి పోవడంతో పాటుఆ3 ఎకరాల భూమిలో కూడా ఎకరం 20 గుంటల భూమి ఎండి పోయిందన్నారు.వ్యవసాయభూమి లోకి



సక్రమంగా సాగునీరు లేక ఎండిపోయిందని....దేవాదుల ప్రాజెక్టు ధ్వారా కాల్వలను నిర్మిస్తానని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా 8 ఏళ్ల క్రితం క్రితం భూమి అడగగా తనకు ఉన్నట్లు వంటి 26 గుంటల భూమిని కాల్వ తవ్వకాల కోసం ఇచ్చానని చెప్పారు. తనది 26 గుంటల భూమి పోవడమే కాకుండా ఈ కాల్వ నిర్మాణం పనులు చేపట్టక పోవడంతో తనతో ఆయాకట్ట రైతులు అనేకమంది సాగు నీరు భూములు ఎండి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.హన్మంత్ తో పాటు అదే గ్రామానికి బీసు సోమయ్య అనే మరో రైతు ఎకరం 26 భూమిని 2012 సం.. లో ఇచ్చినట్లు వారి కుమారుడు బీసు బాషా తెలిపారు. రైతాంగానికి సాగు నీరందని రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోతున్న వ్యవసాయ రైతులకు ఎకరానికి 10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

### ప్రజలకు నాణ్యమైన చేపలు అమ్మకాలు చేసి
## ప్రజల మన్నవలు పొందాలి : సామేల్

**మోత్కూరు: మార్చి 11( వార్త వేదిక సూర్య)**
చేపల వ్యాపారులు నాణ్యమైన చేపలు అమ్మకాలు చేసి ప్రజల నుంచి మన్నవలు పొందాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ముదిరాజ్‌లకు సూచించారు. మంగళవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ లోని శ్రీకాంతాచారి (చెరువు కట్ట) చౌరస్తా వద్ద ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేపల మార్కెట్ " ను సామేల్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ చేపల మార్కెట్‌లో చేపల వ్యాపారులు నాణ్యత చేపలు అమ్మినట్లతే మంచి లాభాలు ఆర్జించవచ్చు నన్నారు. ప్రజల అవసరాల కోసం మున్సిపాలిటీ సహకారంతో ఈ మార్కెట్ ను అభివృద్ధి చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో ఛైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుజ్జం లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,



మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ , మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, స్థానిక నాయకులు బయ్యని రాజు, మందుల సురేష్, సూదగాని పాండు, చేతరాశి అంజయ్య గుండు శ్రీను నేత, మజీద్, అనిల్ ముదిరాజ్ సంఘం సొసైటీ మన్నే బీమయ్య, ఆ సంఘం నాయకులు బొల్లెపల్లి సీతయ్య, బండారు చిరంజీవి, శ్రీహరి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూరు (ఎం) మార్చ్ 11(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రం ఇందిరానగర్ లో నివసిస్తున్న నిరుపేద గీత కార్మికుడు రాగటి నర్సయ్య కుమారుడు రాగటి ఆది నారాయణగౌడ్ డ్రైవర్‌గా హైదరాబాద్‌లో జీవనం సాగిస్తుం



డగా అనారోగ్యంతో రాత్రి స్వర్గస్తులు కావడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ మృతుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ 5000 రూ.లు అందచేసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహాచారి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశంగౌడ్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, జెన్నాయికోడే యుగేందర్, నోముల యాదగిరి, యెలగందుల సైదులు,రంగ శ్రీనివాస్, మేకపోతుల కొమురయ్య, ఎలాగందుల శ్రీను, దిగోజు నర్సింహ చారి, జహంగీర్, ఉగ్గే నరేష్, ఎండీ మునీర్, దిగోజు శ్రీనివాస్ చారి, రాగటి సత్యనారాయణ, చెరుకు వెంకటేశ్వర్లు,గడ్డం వెంకటేష్ గౌడ్,,గట్టు జ్ఞానేశ్వర్, రాగటి వెంకటేష్, బద్దుల మైసయ్య కొల్లోజు సంతోష్, చెరుకు వెంకటేశ్వర్లు, విద్యాసాగర్,గుండెగాని కిరణ్, పాల్గొన్నారు.

## గ్రూప్-2లో 11 ర్యాంక్ సాధించిన సాయి కృష్ణారెడ్డి

**మోత్కూరు మార్చి 11 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ ప్రభుత్వం మంగళవారం నాడు గ్రూప్ 2 పలితాలలో మోత్కూరు పట్టణానికి చెందిన గుర్రం సాయి కృష్ణారెడ్డి రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం సాయి కృష్ణా రెడ్డియాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారు. గతంలో గ్రూప్ 4 లో యాదాద్రి జిల్లా లో ఫస్ట్ ర్యాంక్ లభించింది.సాయి కృష్ణారెడ్డి ప్రతిభ ను గుర్తించి తల్లిదండ్రులు వెన్నంటి ఉండి ఉన్నత స్థాయికి వెళ్లాలని ప్రోత్సాహించి గ్రూప్ 2 కు పరీక్షను వ్రాయించారు. మంగళవారం నాడు విడుదల ఫలితాలలో స్టేట్ 11 వ ట్యాంక్ రావడం తో తల్లిదండ్రులు గుర్రం స్వరాజ్యం, మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తున్నారు.తల్లిదండ్రులు మోత్కూరు లో ఓ కిరాణా షాపు నిర్వహిస్తూ తన ఇద్దరు పిల్లలను ప్రోత్సహించారు. వారి ప్రేరణతో సాయి కృష్ణా రెడ్డి అతని చెల్లి గుర్రం సాయి సుప్రియ గ్రూప్ 4 వ్రాసి మోత్కూరు మున్సిపాలిటీ లో వార్డు ఆఫీసర్ గా పని చేస్తుంది. ఒకే కుటుంబం లో రెండు ఉద్యోగాలు రావడంతో తల్లిదండ్రులు,తో పాటు మోత్కూరు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అదుపు తప్పి కారు.. తృటిలో తప్పిన ప్రాణాపాయం

**మోత్కూరు, మార్చి 11 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం నాడు సాయంత్రం కారు అదుపుతప్పి చెట్ల పొదల లోకి వెళ్ళింది. వివరాల్లోకి వెళితే నల్లగొండ నుండి, జనగామ వెళ్తున్న A.p.15 A..V..7950 నంబర్ గల కారు గుండాల మండలానికి వెళ్లే దారిలో జామ చెట్లబావి గ్రామ పరిధిలో రాగానే అదుపు తప్పిచెట్లపొదలల్లోకి దూసుకెళ్లింది. కారులో ఒక్కరే ప్రయాణిస్తున్నారని అదృష్టవశాత్తు అతనికి ఎలాంటి ప్రాణహాని జరగలేదని స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.








## అంత్యక్రియల కొరకు ఆర్థిక సహాయం అందజేసిన సయ్యద్ గఫర్

**నాంపల్లి మార్చి 11 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** మండలంలోని నేరళ్లపల్లీ గ్రామానికి చెందిన పల్లె రామస్వామి గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది అది తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ గారు అంత్యక్రియల కొరకు 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్, మదా రమేష్ ,గునేబోయిన యాదయ్య,మల్లయ్య ,రాములు ,బచ్చనబోయిన కొండల్ , వంగూరి సైదులు,ఉడుత పర్వతాలు చాపల వెంకటయ్య,ఎడ్ల వెంకన్న ,శ్రీరాములు ,మేకల రాజు ,కర్నాటి అంజి,చందుపాషా, సైద్ సేన్, హుస్సేన్ , ఆక ప్రభు,ఆక నర్సింహా,బారి యాదయ్య ,టేకులపల్లి వెంకన్న,ఎరుకల వెంకటేష్,ఎడ్ల చంద్రయ్య,ఎడ్ల అంజి, పెద్దులు,మదగోని మారయ్య, ఉడుత యాదయ్య,బొడ్డోజు మురళీ,ఎడ్ల సైదయ్య,ఆక లింగయ్య నరసమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## వదువరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ తాళ్లోజు శ్రీనివాసాచారి

**నాంపల్లి మార్చి 11 న్యూస్ (వార్త వేదిక సూర్యా):**
మాడుగుల మండలంలోనీ గిరికొత్తపల్లి గ్రామానికీ చెందిన పోలే సావిత్రమ్మ లక్ష్మయ్య గార్ల ప్రథమ పుత్రుడు మహేందర్ మౌనిక విహహం అమనగల్‌లోని అలేటి నారాయణ



సాగర్ ఫక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి దామెర మాజీ సర్పంచ్ తల్లోజు శ్రీనివాస చారి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు

## మౌలిక వసతులకు కృషి చేస్తా

### - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ జిల్లా బ్యూరో/ వార్త వేదిక సూర్య:**
నార్కెట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లంల గ్రామంలో నిర్వహించిన డబుల్ బెడ్ ఇండ్లకు రూ. 85.34 లక్షల వ్యయంతో మౌలిక వసతుల కల్పన నిర్మాణం పనులకు శంకుస్థాపన



చేసి, మరియు ఔరవాణి గ్రామంలో 56.45 లక్షల వ్యయంతో మౌలిక వసతుల కల్పన నిర్మాణం పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి త్వరలో డబుల్ బెడ్ ఇండ్లులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తాం అని వారు అన్నారు.

## దొడ్డి కొమరయ్య భవనములో తొట్ల మల్సూర్ 26వ వర్ధంతి

**నల్లగొండ జిల్లా బ్యూరో(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తొట్ల మల్సూర్ 26 వర్ధంతి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో దొడ్డి కొమరయ్య భవన్లో



జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న మాట్లాడుతూ ఒక సామాన్య కళ్ళు గీత కార్మిక కుటుంబంలో జన్మించి గీత కార్మికుడిగా, పాలేరుగా పనిచేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ 1942 సంవత్సరములు వెట్టి చాకిరి కౌలుదారి సమస్యలను పరిష్కరించినారు.1947 నల్లగొండ జిల్లాలో500 గ్రామాలలో గ్రామ రాజ్యాలు స్థాపించినారు .60 మంది సైనికుల క్యాంపు పెట్టి చుట్టు గ్రామాలపై పడి రజాకార్లపై నైజాం సైనికులు దొరకకుండా దాడి చేసినారు అర్వపల్లి బస్ పై దాడి కొడగండ్ల క్యాంపుపై ఆగామోత్కూరు వేణుబాముల రజాకార్ల క్యాంపు లపై దాడి చేసినారు 1978 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక చిల్పకుంట్ల సింగల్ విండో చైర్మన్ గా నూతనకల్లు జడ్పిటిసిగా రెండుసార్లు ఎన్నికై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు వేసి గీత కార్మికులకు 25000 ఎక్స్‌గ్రేషియాను 50 వేలకు మరియు 1,00,000 పెంపుకు కృషి చేసినారు వారి అడుగుజాడల్లో ప్రతి గీతా కార్మికుడు నడవాలని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న. జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల గోపాల్ కనగల్ మండల కార్యదర్శి సోము ముత్యాలు సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదు...

### రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 11.(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని ,ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. రబిలో సాగులో ఉన్న పంటలకు సాగునీరు అందటం లేదని వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని, రైతులను తప్పుదోవ పట్టించి దుష్ప్రచారాలు చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఉదయ సముద్రం ప్రాజెక్టుల కింద ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాంటి నీటి కొరతలేదని ఆమె తెలిపారు.

రబి పంటలకు సాగునీటి విడుదల నిర్వహణ పై సోమవారం రాష్ట్ర మంత్రులు, చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం ఆమె మంత్రుల ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా ,పానగల్ సమీపంలో ఉన్న ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఇరిగేషన్, రెవిన్యూ వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు.

ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 1.5 టిఎంసిల నీటికీ గాను 0.86 టీఎంసీల నీటిని ఉదయ సముద్రం ద్వారా వదలడం జరుగుతున్నదని, ప్రస్తుతం ప్రాజెక్టు కింద ఉన్న 67,000 ఎకరాలకు ఈ నీరు సాగు బడికి వార బంది ప్రకారం



పంట కోత వచ్చేవరకు ఇస్తామని తెలిపారు. అందువల్ల రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఉదయ సముద్రం డి-40 కింద ఉన్న 11 -ఎల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ 11 ఎల్ కింద ఉన్న మామిడాల, సర్వారం, ఇందుగుల, గోరింకలపల్లి గ్రామాలన్నిటికీ వారబంది ద్వారా నీరు వస్తుందని, ఈ గ్రామాల తర్వాత కూడా సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేందుకుగాను రెవెన్యూ ,ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో సంయుక్తంగా ఉదయ సముద్రం ను సందర్శించడం జరిగిందని తెలిపారు.?

ప్రాజెక్టు కింద నీటి కొరత గాని ,తేమ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ఫిబ్రవరి నుండి ఎండలు తీవ్రమైన దృష్ట్యా కొంతవరకు నీరు తగ్గిన మాట వాస్తవమని ఆమె తెలిపారు. ఉదయ సముద్రం కు సాగునీటిని విడుదల చేసిన తర్వాత 30% భూగర్భ జలాలు పెరిగాయని అందువల్ల ఉదయ సముద్రం చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. ఇరిగేషన్ ,పోలీస్ రెవిన్యూ, వ్యవసాయ అధికారులు అందరూ సాగునీటిని ఎప్పటికప్పుడు నియంత్రణ చేస్తున్నామని, ఏ ప్రాంతంలో ఎంత నీటిని ఇవ్వాలనే విషయంపై ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులు ,ప్రజలు విషయంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేశామని, వ్యవసాయానికి సంబంధించి సాగునీరు ,తాగునీటి విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదులు సమర్పించవచ్చని, తక్షణమే సంబంధిత శాఖల అధికారులు వీటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నకిరేకల్ ,మునుగోడు, నల్గొండ నియోజకవర్గాలలోని కెనాల్స్ ద్వారా సాగు చేసే భూములకు ఎలాంటి సాగునీటి కొరతలేదని, 10 రోజుల్లో ఇక్కడ కోతలు కూడా పూర్తికానున్నాయని, అయితే దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలలో సాగు చేస్తున్న వేరుశనగ పంటలు ఆలస్యంగా సాగు చేశారని, అక్కడ కూడా పంటలు ఎండిపోకుండా రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉదయ సముద్రం ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి-సిఐటియు

**నల్లగొండ టౌన్, మార్చి 11 (వార్తా వేదిక సూర్య):**
ప్రాజెక్టు పరిధిలో స్థానికంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం నల్లగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేసి సూపర్వైజర్ సరస్వతికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,జిల్లా నాయకులు ఆవుట రవీందర్‌లి మాట్లాడుతు నల్గొండ అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో అనేక సమస్యలతో అంగన్వాడీ టీచర్స్, హెల్పేర్స్ ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రాజెక్ట్ స్థాయిలో ఉండే సమస్యలు పరిష్కరించాలని గతంలో సిడిపిఓ దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం కాకపోవడం, టీచర్స్ కు, హెల్పర్స్ కు రావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందని అన్నారు. గ్యాస్ బిల్లులు రావడం లేదని వాటిని వెంటనే సరిచేసి అంగన్వాడి టీచర్స్




కు అందించాలని. అంగన్వాడి సెంటర్ అద్దెలు రేషియో ప్రకారం చెల్లించాలని, మెటీరియల్ ట్రాన్స్పోర్ట్ చార్జీలు ప్రాజెక్టు అధికారులే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లకు వాడే. సబ్బులు, డీటాయిల్స్, ఫినాయిల్ ఇతర శానిటేషన్ సంబంధించిన పరికరాలు వెంటనే ఇవ్వాలని, కులగణన చేసిన సందర్భంలో ఇస్తామని చెప్పిన పదివేల రూపాయలు వెంటనే చెల్లించాలని కోరారు మూడు నెలల ఏరియర్స్, 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని,మే నెలలో వేసవి సెలవులు పూర్తి సెలవులు ఇవ్వాలని, మార్చి 15 నుండి ఒక పూట అంగన్వాడి నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్ కు రెండు లక్షలు హెల్పర్ కి లక్ష ఇస్తూ వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని,

ప్రతి నెల ప్రాజెక్టు స్థాయి లో సి.డి. పి. ఓ సూపర్వైజర్లకు టీచర్లు హెల్పర్ల తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి. టీచర్స్ కు హెల్పర్స్ ఉండే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత సెక్టర్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, మనిరూప రాజేశ్వరి పాదూరు లక్ష్మి స్వప్న జ్యోతి కవిత భారతి తదితరులు పాల్గొన్నారు

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం

- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి.
- నేర నియంత్రణలో బాగంగా అన్నీ ప్రాంతాలలో సిసిటివి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి.
- ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని చేయాలి.
- జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 11 .(వార్త వేదిక సూర్య):**
పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులు ఉద్దేశించి జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే





సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటి కప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్దవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు.

కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ఏర్పాటుకు కృషి చేయాలని,నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్చంధంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. హైవేలు, ప్రధాన కూడళ్లలో, పార్కింగ్ ప్రాంతాలలో, పెట్రోల్ పంపులు, ధాబాల ఎంట్రీ, ఎగ్జిట్ లలో హై రెజల్యూషన్ గల సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకునేల సంభందిత యజమానులకు తెలియజేయాలని ఎస్.హెచ్.ఒ. లకు సూచనలు చేశారు. వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు.

ఈ సమావేశంలో %ూూూ% మౌనిక ఐపీఎస్,యస్.బి డియస్పి రమేష్, డిటిసి డీఎస్పీ విఠల్ రెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి డీఎస్పీ సైధా,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

# పాఠశాల నిధుల దుర్వినియోగంపై పరిశీలిన

**నాంపల్లి మార్చి 11 న్యూస్ (వార్త వేదిక సూర్యా):**
మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు దుర్వినియోగం జరిగింది అని అందిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాంపల్లి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మంగళవారం చిట్టెంపహాడ్ పాఠశాలలో విచారణ చేపట్టారు. పాఠశాలకు మైనర్ మరమ్మతులు, మూత్రశాలల నిర్మాణం, మంచినీటి సదుపాయం కోసం, ఎలక్ట్రిసిటీ పనుల కోసం ఆరు లక్షల 50 వేల రూపాయలు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు మంజూరు కావడం జరిగింది. పాఠశాలకు చేయవలసిన ఎలక్ట్రిసిటీ పనులు చేయలేదని, మంచినీటి వసతి కల్పించవలసి ఉండగా పాత ట్యాంకుకు నల్ల కనెక్షన్లు ఇచ్చినట్లు, మోటర్ బిగించకుండా ఇటీవలనే ఎలాంటి కరెంట్ కనెక్షన్, పైప్ లైన్ కనెక్షన్ లేకుండా వాటర్ ట్యాంకులో




ఒక పాత మోటర్ వేసి ఉంచినట్లు ప్రత్యేక అధికారి గుర్తించారు. మూత్రశాలలు నిర్మించవలసి ఉండగా నిర్మించకుండానే సగం పనులు చేసి పనులు పూర్తయినట్లుగా రిపోర్టు ఇవ్వటం ఏమిటని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అంటే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉంటారు కేవలం చైర్మన్, హెచ్ఎం తీర్మానం మేరకే నిధులు ఎలా డ్రా చేస్తారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఎం బి నమోదు చేసిన పనులపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నిజనిర్ధారణ చేయాలని, పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేయాలని, మూత్రశాలల నిర్మాణం చేపట్టాలని ప్రజలు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరి స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, బుషిపాక ఏడుకొండలు, గిరి స్వామి, బచ్చనబోయిన శ్రీశైలం, పందుల బిక్షం, అబ్బనబోయిన సైదులు, బుషిపాక నరేష్, కృష్ణ ఉగ్గపల్లి శ్రీను, వజ్జ వెంకట్ రెడ్డి, నరసింహ, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ ఎత్తు పెంచాలి : సిపిఎం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 11, (వార్త వేదిక సూర్య):**
11వ వార్డు అర్బన్ కాలనీ లో గతంలో నిర్మించిన డ్రైనేజీ ఎత్తు పెంచి మురికి నీరు పోయే విధంగా చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. మంగళవారం ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాటలి కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు అర్బన్ కాలనీలో డ్రైనేజీ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రావుల సత్యనారాయణ ఇంటి బజారులో పడమర వైపు రోడ్డు లేకపోవడంతో డ్రైనేజీ నీరు మొత్తం వచ్చి అక్కడ ఆగిపోతున్నాయన్నారు. డ్రైనేజీ నీరు ఎక్కడ పోలేక గుంతల్లో నిలబడి దోమలు పెరిగి ఆ బజారు ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. వెంటనే డ్రైనేజీ ఎత్తు పెంచి రావుల సత్యనారాయణ ఇంటి నుండి తూర్పు వైపుకు మురికి నీరు ప్రవహించే విధంగా డ్రైనేజీ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా అనేక చోట్ల సిసి రోడ్డు నిర్మాణం చేసి డ్రైనేజీ నిర్మించకుండా వదిలివేయడంతో ఇండ్లలో ఉన్న డ్రైనేజీ నీరు రోడ్డు మీద ప్రవహించి రోడ్డు డ్యామేజీ కావడంతో పాటు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని దానితో ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి దండెంపల్లి సరోజ, శాఖ సభ్యులు దండెంపల్లి యాదయ్య, సలివోజు విష్ణుమూర్తి, సర్దార్ అలీ, రావుల సత్యనారాయణ పాల్గొన్నారు



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## మృతుడి కుటుంబానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**మేడ్చల్,మార్చి 11(వార్త వేదిక సూర్య):** మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి మండలం ఐడిపియల్ ఇంద్రనగర్ కాలనికి చెందిన రవి (38 వయస్సు) ఈ నెల 9వ తారీకు రోజున అకస్మాత్తుగా అస్వస్థతకు గురై మరణించారు. అతని కుటుంబం భార్య ,ఇంటర్ చదివే అబ్బాయి, టెన్త్ క్లాస్ చదివే అమ్మాయి ఉన్నారు,ఆయన్ మృతి తో కుటుంబ ప్రస్తుత పరిస్థితుల్లో వాళ్ల కుటుంబ భారం మొత్తం అతని భార్య మీద పడింది . విషయం గమనించిన స్థానికంగా ఉన్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పుట్టపాగ మధు, కొంతమంది యువకులు కాలనీ వాసులు విరాళాలు సేకరించి 52,000 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని చేసి కుటుంబానికి అందించి వారికి అండగా నిలిచారు .వారి యొక్క మానవత హృదయానికి స్థానికులు అభినందనలు తెలిపారు.

## నెర్రెలు బారుతున్న పంట పొలాలు

### నీళ్లు అందగా ఎండిపోయిన వరి చేను

**చిట్యాల, మార్చి 11(వార్త వేదిక సూర్య):** వేసవికాలం సమీపిస్తున్న వేళ భూగర్భ జలాలు అడుగంటడంతో వ్యవసాయానికి సాగునీరు అంతక పంట పొలాలు నెర్రేలు బారుతున్నాయి అని ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు ఉష్ణోగ్రత శాతం పెరుగుతూ ఉంటే పంట పొలాలు ఎర్రబడి



ఎండిపోతున్నాయి.అక్కడక్కడ పశువులకు వదిలేస్తున్నారు.సరైన దశలో నీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నాయి.బోర్లన్నీ వట్టిపోయి పంటపొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.భూగర్భ జలాలు అడుగంటుతున్న తరణంలో సాగునీటి సమస్య లతో పాటు తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది .కాబట్టి వేసవి లో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

## జేకే ఆర్ట్‌క్రాఫ్ట్ & డోర్మకాబాను ఆవిష్కరణ

**హైదరాబాద్,మార్చి 11(వార్త వేదిక సూర్య):**
ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ఆకాంక్షల కారణంగా హైదరాబాద్‌లో పనితీరు ఆధారిత జీవనశైలి, యాక్సెస్ సొల్యూషన్‌ల కోసం డిమాండ్ పెరుగుతోంది. ఈ మార్పును గుర్తించిన జేకే ఆర్ట్‌క్రాఫ్ట్, డోర్మకాబాతో కలిసి లగ్జరీ గృహాలు, బోటిక్ హోటళ్లు, ఆధునిక కార్యాలయ స్థలాలకు అత్యాధునిక పరిష్కారాలను అందించే నగరంలోనిఅతిపెద్ద లైఫ్‌స్టైల్




షోరూమ్‌లలో ఒకదానిని గ్రాండ్‌గా ప్రారంభించారు. డోర్మకాబా ఇండియా ఎండీ నటేష్, జేకే గ్రూప్ ఇండియా చైర్మన్ నేమ్‌చంద్ గాలా, ఐఐఐడీ చైర్మన్ ఆర్చ్ నిరూప్ రెడ్డి, ఆర్చ్ పల్లవి అంచూరి, ఆర్చ్ రవి అంచూరి ఈ షోరూమ్‌ను వేడుకగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మార్కెట్ ఇండియా ఎస్‌వీపీ నటేష్ బాలకృష్ణ మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక అనుభవ కేంద్రం సౌందర్యాన్ని కార్యాచరణతో మిళితం చేసే ప్రీమియం లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల యొక్క క్యూరేటెడ్ ఎంపికను ప్రదర్శిస్తుందన్నారు. ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, వివేకం గల ఇంటి యజమానుల కోసం రూపొందించబడిన ఈ షోరూమ్ ఆధునిక జీవన వాతావరణాలను మెరుగుపరిచే ప్రపంచ స్థాయి పరిష్కారాలను అన్వేషించ డానికి ఒక-స్టాప్ గమ్యస్థానం అని పేర్కొన్నారు. “అధునాతన, అధిక పనితీరు గల జీవనశైలి ఉత్పత్తులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ షోరూమ్ ఆవిష్కరణ, చక్కదనాన్ని కలిపి, కస్టమర్లు వారి అభివృద్ధి చెందుతున్న ఆకాం క్షలకు అనుగుణంగా పరిష్కారాలను అనుభవించగల స్థలాన్ని సృష్టిస్తుంది” అని అన్నారు.




## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

- వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- త్రాగునీటి సమస్య, ఎల్ఆర్ఎస్‌పై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష
- తమ విధులను అశ్రద్ధచేస్తే చర్యలు తప్పవు
- ఎల్ఆర్ఎస్ ను అందరూ ఉపయోగించుకోవాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**చౌటుప్పల్,మార్చి 11(వార్త వేదిక సూర్య):**
వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన నివారణ చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హను మంతరావు తెలిపారు. చౌటుప్పల్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో మంచినీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బోర్‌వెల్స్, హ్యాండ్ పంప్‌లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. మంచినీటి ట్యాంకుల పరిస్థితి, లీకేజీ లపై పరిశీలన చేసి ట్యాంకుల మరమ్మతులు, క్లీనింగ్ పనులు చేయిం చాలని, విధులను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. మండలంలోని గ్రామాల వారీగా మంచినీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులను అరా తీశారు. రానున్న వేసవికాలంలో మంచి నీటి సమస్య తలెత్తకుండా ఇప్పటినుండే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ నీరు, బోర్లలో ఉన్న నీరు సరిపోకపోతే స్థానికంగా ఉన్న బోర్లను కూడా తీసుకొని మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మంచినీటి సమస్య ఉన్నదగ్గర అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. వర్షాకాలంలో వర్షం నీరు వృధా పోకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలన్నారు. ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ను ఈ నెల




31వరకు ఉపయోగించుకుంటే 25శాతం డిస్కౌంట్ ఉందని, ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకునేలా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ప్రోత్సహించాలన్నారు. గ్రామాలలో రెవెన్యూ కు కార్యదర్శిలే ప్రధానమని, గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కార్యదర్శులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య, చెత్త, డ్రైనేజీలు, నర్సరీలు, విద్యుత్తు తదితర అన్ని సమస్యలను కార్యదర్శులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సమస్యపై జిల్లా కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది ఇప్పటివరకు ఏ విధంగా పనిచేసినప్పటికీ ఇప్పటినుండి కచ్చితంగా పనిచేయాలని, గ్రామాల్లో అన్ని వార్డులలో తిరిగి సమస్యలను తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచిగా పని చేసినవారికి ప్రజలలో గుర్తింపు ఉంటుందన్నారు. తన బాధ్యతలను ఎవరు విస్మరించిన చూస్తూ ఊరుకోమని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహసిల్దార్లు తరచుగా రివ్యూలు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శేఖర్ రెడ్డి, డీఈ దీన్ దయాల్, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ సందీప్ కుమార్, ఏఈవో ముత్యాల నాగరాజు, ఎంపీవో అంజిరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

### - ఆలయ కమిటీ చైర్మన్‌గా మద్ది ప్రతాపరెడ్డి

**గుమ్మడిదల, మార్చి 11(వార్త వేదిక సూర్య):**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరన్న గూడెం గ్రామంలో అతి పురాతనమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో నూతన పాలకమండలిని సోమవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ కంటెస్టెంట్ పార్లమెంట్ సభ్యులు నీలం మధు ముదిరాజ్, టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈప్రాంతంలో ఎంతో పేరుగాంచిన దేవాలయంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఉందని భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తుంటారు. కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకల్పన చేయాలని పాలకమండలి సభ్యులకు సూచించారు. గతంలో లాగా కాకుండా దేవాలయ అభి వృద్ధికి పాటుపడాలని తెలిపారు. దేవునికి ఎల్లప్పుడూ సేవచేయాలనే దృక్పదంతో ఉండాలని కోరారు.

ప్రతి ఏడాదిలాగా ఈసారి కూడా ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వహించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం వసతి, నీటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి,డైరెక్టర్లుగా యాదగిరి గౌడ్,వీరస్వామి,పోతురాజు ఆశ,గడ్డం జంగారెడ్డి,ఎం.శ్రీనివాస్ గౌడ్,భజరంగ్ సింగ్,పొన్నబోయిన రాజు,పూజారి



కృష్ణ,ఎం.వీరమల్లేష్,జి. కోటేశ్వర్ గౌడ్,బి. భాస్కర్ గౌడ్,యు.అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ భవిష్యత్ కార్యాచరణను వివరించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన పటాన్చెరు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్



చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్,టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి. నీలం మధు.బీరం గూడ టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్, బొంతపల్లి టెంపుల్ చైర్మన్ లు సురభి నాగేందర్, గౌడ్,సద్ది భాస్కర్ రెడ్డి,గటాటి భద్రప్ప,చంద్రరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి రవీందర్ గౌడ్ పుట్ట నర్సింగరావు వడ్డె కృష్ణ,పటాన్చెరు జిన్నారం గుమ్మడిదల నాయకులు మాజీ ఆలయ డైరెక్టర్లు యాదగిరి గౌడ్ ,వీరస్వామి, ఆషా,శ్రీనివాస్ గౌడ్,బజరంగ్ సింగ్ ,రాజు ,కృష్ణ, కోటేశ్వర్ గౌడ్ ,భాస్కర్ గౌడ్ ,అశోక్ గౌడ్ ,శివ నాగులు , కార్యకర్తలు భక్తులు భారీ సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిల చిత్రపటాలకి పాలాభిషేకం

### రూ. లక్ష రుణమాఫీ పట్ల సర్వత్ర హర్షం

### స్థానిక ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి చేనేతలకు చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు

**చండూరు,మార్చి 11(వార్త వేదిక సూర్య):**
చేనేతలకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మంగళవారం చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్) ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ చౌరస్తాలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా




మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేతల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎప్పటికప్పుడు కృషి చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం అందరూ కలిసి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈఆ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు, సిపిఎస్ నాయకులు రాపోలు జగదీష్, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జూలూరు వెంకటేశం, బొల్ల వెంకటేశం, చిట్టిపోల్ వెంకటేశం, కోశాధికారి వర్కాల విజయ్, రాపోలు జగదీష్, ప్రధాన కార్యదర్శి దూస గణేశ్, ప్రచార కార్యదర్శి సంగెప్ మల్లేష్, సంగెపు గణపతి, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్,గంజి అశోక్, శ్రీకాంత్, రావిరాల రాజు, శివరాజు,ఏషాల మహేష్, తిరందాస్ ఆంజనేయులు, ఏలే సుధాకర్, నందు, వీరేశం,సత్తయ్య, శ్రీనాథ్ రాఘవేంద్ర, రవి,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్, ఏఐ సహాయంతో వ్యవసాయం

**హైదరాబాద్,మార్చి 11(వార్త వేదిక సూర్య):**
వ్యవసాయ ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉన్న పిక్సెలిన్ సైన్సెస్, “పంటల దిగుబడిని పెంచడానికి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచ డానికి, తెగుళ్ళ నిరోధకతను పెంపొందించడానికి” రూపొందించిన సంచలనాత్మక పరిష్కారమైన పాలిహలైట్ కాంప్లెక్స్, బెలెనస్, వెర్వాక్టర్ లను హెచ్ఐసీసీ లో జరిగిన వ్యవసాయ సదస్సులో పాల్గొన్న తుమ్మల యుగంధర్ చే సగర్వంగా ప్రకటించారు. వాటితోపాటు డ్రోన్, ఏఐ సహాయంతో కూడా వ్యవసాయం చేసే పద్ధతులు వివరించారు. సంవత్సరాల పరిశోధన తర్వాత అభివృద్ధి చేయబడిన, ఉత్పత్తులు సహజ పదార్థాలు, స్థిరమైన పోషకాల పంపిణీ, నీటి సంరక్షణ, వ్యాధి నిరోధకతను ఏకీకృతం చేస్తాయి. ఎరువుల వాడకాన్ని తగ్గించడం, డ్రోన్ లు ఏఐ ఆప్ లో ద్వారా తక్కువ సమయంలో రైతులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పిచికారి చేయడం ద్వారా రైతులు ఇప్పుడు పంట దిగుబడిని 20 నుంచి 50 శాతం పెంచుకోవచ్చు అని తుమ్మల యుగంధర్ ఈ సదస్సులో తెలిపారు.

పిక్సెలిన్ సైన్సెస్ సుస్థిర వ్యవసాయానికి కట్టుబడి ఉంది, ”కంపెనీ మేనేజ్‌మెంట్ బసంత్ నాదెళ్ల, ప్రదీప్ యల్లంకి, మురళీ నాదెండ్ల, హరి నాదెండ్ల, రాంబాబు, సతీష్ నలజాల మాట్లాడుతూ.., తమ కంపెనీ ఉత్పత్తులు ఆధునిక వ్యవసాయ సవాళ్లను ఎదుర్కోవడానికి పర్యావరణ




అనుకూలమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారంతో రైతులకు శక్తిని ఇస్తాయని చెప్పారు.

## విపత్కాలంలో మీ సేవకులకు సలాం

### (మార్చి11 జాతీయ కోవిడ్-19 దినోత్సవం)

**హైదారాబాద్, మార్చి 11(వార్త వేదిక సూర్య):**
కరోనా మహమ్మారి విజృంభిస్తున్న ఆ రోజుల్లో తన మన భేదం లేదు భయంతో తల్లడిల్లారు మన పర అనే మమకారం లేదు కరోనా సోకిందా! ఇక ఖతం అందరికీ దూరమే కానీ డాక్టర్లు ఒకపక్క స్వచ్ఛంద సేవకులు మరోపక్క తమ ప్రాణాలు పణంగా పెట్టీ కరోనా బాధితులకు అండగా నిలబడి వారికి ధైర్యమిస్తూ బతుకుపై భరోసా కల్పిస్తూ సేవలు అందించిన తీరు ఆ సేవల అవసరత, ప్రాధాన్యతను గుర్తెరిగి అందుకు ముందుకు వచ్చి సేవలు చేసిన వారిని ఈ సమాజం ఎన్నటికీ మరచిపోలేదు. ఎందరో ధాత్రు హృదయులు దానాలు చేశారు దాతలు గా మిగిలి ఉన్నారు అలాంటి విపత్కర పరిస్థితులలో షెల్టర్ హోమ్ ను ఏర్పాటు చేసి సేవలు అందించిన మా సంస్థ వివిధ శాఖల సమన్వయంతో ముందుకు నడుస్తూ విపత్కర పరిస్థితులలో ప్రత్యక్షంగా మనం సేవలు అందిస్తేనే మనుషులుగా మనకు పరమార్థం అని భావించి కరోనా బాధితులకు సేవలు అందించేందుకు నడుం బిగించడం జరిగింది కరోనా బాధితులకు మేమున్నాం అంటూ భరోసా కల్పిస్తూ మందులు నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది కరోనా ప్రారంభం నుండి అంతం వరకు అహర్నిశలు




వైద్యులు, పోలీసులు, స్వచ్ఛత సిబ్బంది, మా సంస్థ కలిసి పనిచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనాలు తెలియ జేసుకుంటున్నాము. ఆ పరిస్థితులలో బల్దియా డిప్యూటీ కమిషనర్లు శ్రీ విజయ కృష్ణ గారు, శ్రీ హరి కృష్ణయ్య గారు, వివిధ రంగాలలోని ప్రముఖులు డాక్టర్ జాల సత్యనారాయణ గారు, డాక్టర్ కిరణ్ కుమార్ ధరణికోట గారు, భవాణి ప్రసాద్ గారు, కృష్ణాది శేషు గారు, శ్రీనివాసరావు గారు, డాక్టర్ గోవింద్ రెడ్డి గారు, డాక్టర్ పులేందర్ నాయుడు గారు, డాక్టర్ జలపతిరెడ్డి గారు, డాక్టర్ ఇంద్రసేనా రెడ్డి గారు, డాక్టర్ సూలపాణి గారు, డాక్టర్ మార్కండేయులు గారు, గణేష్ చెట్టి గారు, డాక్టర్ విజయరంగా గారు,



డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ గారు, లయన్ యాదయ్య గారు, మాధవి గారు, శ్యామల గారు, లయన్ అల్బరిక్ గారు, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కృషి చేయడం జరిగింది ఇంకా ఈ సందర్భంగా కరోనా విపత్కర పరిస్థితులలో తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు ప్రత్యక్షంగా పరోక్షంగా అందజేసిన రఘుశ్రీ, కె శ్రావణ్, ఎన్ సురేష్, టి శివకృష్ణ, ఉస్సేన్, లావణ్య, మమత, పరమేశ్వర్ తదితరలందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ కరోనా విపత్కర పరిస్థితులను గుర్తు చేసుకుంటూ తెలియజేశారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
12, మార్చి 2025


# సినీ వార్తలు

## ఉమెన్ రెస్పెక్ట్‌గా ఫీలయ్యే "దిల్ రూబా"

**- హీరో కిరణ్ అబ్బవరం**

"క" సినిమా సూపర్ హిట్ తర్వాత సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న మూవీ "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. న్యూ ఏజ్ కమర్షియల్ మూవీగా ఈ నెల 14న హోలీ పండుగ సందర్భంగా ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఇప్పటికే సాంగ్స్, టీజర్, ట్రైలర్ తో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకున్న "దిల్ రూబా" అన్ని వర్గాల ప్రేక్షకుల దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో వెల్లడించారు హీరో కిరణ్ అబ్బవరం.



– "దిల్ రూబా" సినిమా నిన్న ఫైనల్ గా చూసుకున్నాం. మూవీ ఔట్ పుట్ చూశాక చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్, ట్రైలర్ అందరికీ బాగా రీచ్ అయ్యింది. ఈ సినిమా వుమెన్ రెస్పెక్ట్ ఫీలయ్యేలా ఉంటుంది. మిగతా వారితో పాటు ఫీమేల్ ఆడియెన్స్ "దిల్ రూబా"ను బాగా ఇష్టపడతారు. 2గంటల 20నిమిషాల మూవీలో ఎక్కడా బోర్ ఫీల్ అవ్వరు. థియేటర్స్ నుంచి బయటకు వచ్చేప్పుడు ఒక మంచి మూవీ చూశామనే భావిస్తారు. "క" కంటే ముందు చేసిన సినిమా కదా ఇందులో కొత్తగా ఏదీ ఉండకపోవచ్చు అనుకుంటారు కానీ 10 టు 20 పర్సెంట్ సీన్స్ ఎక్కడైనా చూసినట్లు అనిపించినా మిగతా మూవీ మొత్తం న్యూ ఏజ్ కమర్షియల్ దారిలో వెళ్తూ ఆకట్టుకుంటుంది.

– "దిల్ రూబా"లో ఏదో ఉంటుందని ఎక్స్ పెక్ట్ చేయొద్దనే మేము ముందే ప్రెస్ మీట్స్ లో కథ రివీల్ చేశాం. లవ్ లోని మ్యాజిక్ మూవ్ మెంట్స్ ను ఎంజాయ్ చేస్తారు. హీరో క్యారెక్టరైజేషన్ బాగుంటుంది. మనం సారీ, థ్యాంక్స్ ఎలా పడితే అలా చెప్పేస్తుంటాం. కానీ హీరోకు అలా చెప్పడం నచ్చదు. సారీ, థ్యాంక్స్ మాటలకు ఒక విలువ ఉందనేది అతని వెర్షన్. ఎక్స్ లవర్ ప్రెజెంట్ లవర్స్ ను కలపడం కొత్తగా ఉంటుంది. ఇప్పటిదాకా మన సినిమాల్లో ఎక్స్ లవర్ వల్ల గొడవలు జరగడం, కామెడీగా చూపించడం జరిగింది. కానీ "దిల్ రూబా"లో ఎక్స్ లవర్ తో కూడా ఒక స్నేహాన్ని షేర్ చేసుకోవచ్చు, మోరల్ సపోర్ట్ ఇవ్వొచ్చనే మంచి పాయింట్ ను మా మూవీలో చూస్తారు. "క" సినిమా సక్సెస్ తర్వాత "దిల్ రూబా"లో మేము ఎంతవరకు ఏమేం ఛేంజెస్ చేసి బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వగలమో అక్కడి వరకు మార్చాం.

– "దిల్ రూబా" సిద్ధు క్యారెక్టరైజేషన్ హైలైట్ గా ఉంటుంది. ఆ క్యారెక్టర్ ఎమోషనల్ డ్రైవ్ లో మూవీ సాగుతుంది. పూరి జగన్నాథ్ సినిమాల్లో హీరోలు క్యారెక్టరైజేషన్స్ లా ఇందులో హీరో సిద్ధు నమ్మే సిద్ధాంతం, అతను చెప్పే మాటలు ప్రేక్షకులను ఆలోచింపజేస్తాయి. హీరో సారీ, థ్యాంక్స్ ఎందుకు చెప్పడు, అతని ఫ్యామిలీలో జరిగిన ఫ్లాష్ బ్యాక్ ఏంటి అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సినిమా చేసేప్పుడు నేను కూడా కొంత మారాను. ఊరికే సారీ, థ్యాంక్స్ చెప్పి ఆ మాటల విలువ తీయొద్దు అనుకున్నాను. మనిషి మోసం చేసినప్పటి నుంచే దేవుడు అతనితో మాట్లాడటం మానేశాడు, తప్పు చేయని ప్రతివాడూ హీరోనే, కానీ చేసిన తప్పు తెలుసుకున్నవాడు ఇంకా పెద్ద హీరో లాంటి హీరో చెప్పే డైలాగ్స్ హిట్టింగ్ గా ఉంటాయి. అన్ని ఎలిమెంట్స్ తో మూవీ అంతా ప్యాకేజ్ లా ఉంటుంది.

## డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ - ఆది సాయికుమార్

కొత్తతరహా కథలతో రూపొందే డివోషనల్ థ్రిల్లర్స్‌కు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ వుంది. ఇప్పుడు అదే తరహాలో ఓ ఇంట్రెస్టింగ్ డివోషనల్ కథతో రూపొందుతున్న చిత్రం 'షణ్ముఖ' కూడా ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతోంది. డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'షణ్ముఖ'. అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీ రామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నటుడు ఆది సాయికుమార్ మాట్లాడుతూ " విడుదలకు ముందే ఈ సినిమా అన్ని డిజిటల్ హక్కులు, అన్ని భాషల శాటిలైట్ హక్కులు, థియేట్రికల్ హక్కులు ఫ్యాన్సీ రేటుకు అమ్ముడు పోవడం ఆనందంగా ఉంది. నా సినిమా విడుదలై సంవత్సరం దాటిపోయిది. ఫైనల్‌గా మార్చి 21తో షణ్ముఖతో వస్తున్నాను. ఈ సినిమా క్రెడిట్ అంతా దర్శక, నిర్మాత షణ్ముగం సాప్పని.



ఈ సినిమా విషయంలో ఆయన చాలా కష్టపడ్డాడు. ఈసినిమా బిజినెస్ అయిపోవడం కూడా హ్యాపీగా ఉంది. రవిబసూర్‌తో సంగీతంతో పాటు ఆయన అందించిన నేపథ్య సంగీతం సినిమాను మరో లెవల్‌కు తీసుకవెళుతుంది. అవికాతో పనిచేయడం హ్యాపీగా పీలయ్యాను. మళ్లీ మరో సారి ఆమెతో ఓ సినిమా చేయాలని ఉంది. తప్పకుండా మంచి సినిమాకు ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. కాబట్టి ఈ సినిమా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది అన్నారు.



## విక్రమ్ వీర ధీర సూరన్ పార్ట్ 2 లవ్ సాంగ్

చియాన్ విక్రమ్ మోఎస్ట్ ఎవైటెడ్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్ పార్ట్ 2. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన 'వీర ధీర సూరన్ పార్ట్ 2' ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ కళ్లల్లో సాంగ్ ని రిలీజ్ చేశారు. స్టార్ కంపోజర్ జీవి ప్రకాష్ కుమార్ ఈ పాటని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. శరత్ సంతోష్, రేష్మ శ్యామ్ తమ ప్లజెంట్ వోకల్స్ మెలోడీ అండ్ గ్రేస్ ని మరింత ఎలివేట్ చేశారు. రాజేష్ గోపిశెట్టి రాసిన లిరిక్స్ మనసుని హత్తుకున్నాయి. ఈ సాంగ్ లో విక్రమ్, దుషార విజయన్ కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా వుంది. ఈ లవ్ ట్రాక్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తున్నారు. సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్.

## నేచరల్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం వస్తుందా?

బెంగుళూరు భామ రుక్మిణి వసంత్ పేరు కూడా ఎక్కువగా వినిపిస్తుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది రుక్మిణి. కన్నడ హీరో రక్షిత్ శెట్టి హీరోగా తెరకెక్కిన సప్త సాగారాలు దాటి సైడ్ ఎ సినిమాతో రుక్మిణి సినీ



ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరి మనసుల్ని గెలుచుకున్న రుక్మిణి వసంత్ ఆ తర్వాత దానికి సీక్వెల్ గా వచ్చిన సప్త సాగరాలు దాటి సైడ్ బి లో కూడా నటించి నేచరల్ పెర్ఫార్మర్ గా మంచి పేరు దక్కించుకుంది. గతేడాది నిఖిల్ తో కలిసి అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాతో టాలీవుడ్ లో అరంగేట్రం చేసింది రుక్మిణి. ఈ సినిమాతో టాలీవుడ్ లో గ్రాండ్ ఎంట్రీ దక్కుతుందనుకున్న రుక్మిణి వసంత్‌కు అప్పుడో ఇప్పుడో ఎప్పుడో తీవ్ర నిరాశను మిగిల్చింది. అసలు ఆ సినిమా ఎప్పుడు రిలీజైంది ఎప్పుడు థియేటర్ల నుంచి పోయిందనే విషయం కూడా తెలియకుండా జరిగిపోయింది. సుధీర్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా రుక్మిణిని చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఇదిలా ఉంటే రీసెంట్ గా రుక్మిణి ఓ ఇంటర్వ్యూలో టాలీవుడ్ లో తనకు ఇష్టమైన హీరో ఎవరో చెప్పింది. తెలుగులో మీకు ఏ హీరో అంటే ఇష్టం? ఎవరితో కలిసి నటించాలనుందని అడగ్గా దానికి రుక్మిణి సమాధానమిచ్చింది. తనకు నేచురల్ స్టార్ నానితో కలిసి పని చేయాలనున్నట్టు తెలిపింది రుక్మిణి వసంత్. నానితో కలిసి వర్క్ చేయడమంటే ఇష్టమని చెప్తున్న రుక్మిణి, నాని రేంజ్ డిఫరెంట్ అని, అతను చేసే సినిమాల్లో ఒక అర్థముంటుందని తెలిపింది.

## క్రైమ్, కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'



బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సమ్మర్ లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్ గా 'చౌర్య పాఠం' ఏప్రిల్ 18న థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. పరీక్షలు ముగిసి, వేసవి సెలవులు ప్రారంభమౌతున్నందున ఈరిలీజ్ డేట్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు పర్ఫెక్ట్ టైం. వినోదాన్ని ఆస్వాదించాలనుకునే స్నేహితులకు ఈ మూవీ ఒక సరదా ప్రయాణంగా ఉంటుంది. లీడ్ యాక్టర్స్ వారి ముఖాలను రహస్యంగా కప్పి ఉంచిన రిలీజ్ పోస్టర్ ఆసక్తిని మరింత పెంచుతుంది. విడుదలకు దాదాపు ఒక నెల సమయం ఉన్నందున, చిత్ర బృందం ప్రమోషనల్ యాక్టివిటీస్ ని వేగవంతం చేస్తోంది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహిస్తున్నారు. దావ్‌జాంద్ మ్యూజిక్ అందిస్తున్నారు.



## సాయి కుమార్‌కి కొమరం భీమ్ జాతీయ పురస్కారం

నటుడిగా స్వర్ణ ఉత్సవం జరుపుకుంటున్న డైలాగ్ కింగ్ సాయి కుమార్ 'అగ్ని' సాయి కుమార్ కి 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారానికీ ఎంపికచేసినట్లు సెలక్షన్ చైర్మన్ సి.పార్ధ సారధి ఐఎఎస్, కో-చైర్మన్ నాగబాల డి.సురేష్ కుమార్, కన్వీనర్ కొమరం సోనే రావు, శిడాం అర్జు మాస్టారు, అధికారిక ప్రకటనలో తెలియచేసారు. గత 12 సంవత్సరాలుగా 'భారత కల్చరల్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్' సంయుక్త నిర్వహణలో ఈ అవార్డ్ ను అందిస్తున్నామని, గతంలో ఈ కొమరం భీమ్ అవార్డును సుద్దాల అశోక్ తేజ, అల్లాణి శ్రీధర్, లెజెండరీ ఆర్టిస్ట్ రాజేంద్ర ప్రసాద్, గూడ అంజయ్య వంటి దిగ్గజాలకు ఈ పురస్కారం తో సన్మానించమని, అవార్డు తో పాటు జ్ఞాపిక ను, యాభై ఒక వెయ్యి రూపాయల నగదు అందిస్తామని, కమిటి సభ్యులు తెలియచేసారు.

మార్చ్ 23 వ తేది నాడు ఈ పురస్కరోత్సవం కొమరం భీమ్ జిల్లా, ఆసిఫాబాద్ కేంద్రం లోని ప్రమీల గార్డెన్స్ లో స్తానిక శాసనసభ్యులు శ్రీమతి కోవా లక్ష్మి, ప్రముఖ బి జే పి నాయకులు శ్రీ అరిగెల నాగేశ్వర రావు గారి పర్యవేక్షణలో జరుపుతున్నామని, రాజకీయ, సినీ, వ్యాపార, గిరిజన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని వారు తెలియ చేసారు. ఈ సందర్భంగా గిరిజన కళాకారులతో పలు గిరిజన సాంప్రదాయ నృత్యాల ప్రదర్శన ఆకర్షణ కాబోతుందని తెలిపారు.

## ఆ కసితోనే డాన్స్ నేర్చుకున్నా!

బాలీవుడ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్ కి సుపరిచితమే. 'యారియాన్ 2' తో బాలీవుడ్ లో లాంచ్ అయిన అమ్మడు అటుపై టాలీవుడ్ కి ప్రమోట్ అయింది. మిస్టర్ బచ్చన్ లో మాస్ రాజా రవితేజకి జోడీగా నటించింది. కానీ తొలి సినిమా ఫ్లాప్ ఇచ్చినా? నటిగా పాస్ అయింది. వచ్చిన అవకాశంతో ట్యాలెంటెడ్ గా నిరూపించుకుంది. దీంతో సొగసరికి మరో రెండు అవకాశాలు వరించాయి. ప్రస్తుతం 'కింగ్ డమ్', 'కాంత' చిత్రాల్లో నటిస్తోంది. తాజాగా అమ్మడు చిన్న నాటి సంగతుల్ని గుర్తు చేసుకుంది. చిన్నప్పుడు బొద్దుగా ఉండేదట. దీంతో టీనేజ్ కి వచ్చేసరికి బాగా లావుగా తయారైందట. అమ్మ డాన్స్ టీచర్ కావడంతో ఇతర పిల్లలతో పాటు తాను కూడా డాన్సు నేర్చుకునేదట. కానీ లావుగా ఉండటంతో డాన్సు సరిగ్గా చేయలేకపోయేదట. దీంతో తోటి పిల్లలు చూసి ఎగతాళి చేసేవారట. ఆ మాటలకు కోపం, ఏడుపు తన్నుకొచ్చేదట. దీంతో ఎలాగైనా మంచి డాన్సర్ కావాలని ఓ లక్ష్యంతో డాన్సు నేర్చుకున్నట్లు తెలిపింది. అలాగే కెరీర్ లో ఓ చేదు జ్ఞాపకంగా దాచుకోకుండా చెప్పేసింది. కాలేజీకి నడుచుకుంటూ వెళ్తుండగా క్యాంటీన్ ముందు బురదలో జారి పడిందట. దీంతో అందరూ చూసి పగలబడి నవ్వుకున్నారట. ఆ సంఘటన గుర్తుకు వచ్చినప్పుడల్లా చాలా అసౌకర్యంగా పీలవుతుందట. చాలా ఇబ్బందిగానూ ఇప్పటికీ ఆ సన్నివేశాన్ని ఫీలవుతుందని తెలిపింది. అలాగే భాగ్య శ్రీ మంచి స్పోర్ట్స్ ఉమెన్ అని కూడా. చిన్నప్పుడు స్కూల్లో కన్నా ప్లే గ్రౌండ్ లోనే ఎక్కువగా గడిపేదట. అలాగని చదవని విద్యార్థిని కాదంటుంది. చదువులోనూ మంచి మార్కులే సంపాదించానంటోంది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**